నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
మంగళవారం | 2 జులై 2024 | పేజీలు 9

## శ్రీవారి ఆలయ అర్చకులు, ఆగమ సలహాదారులతో ఈఓ సమీక్ష

**తిరుమల, మేజర్‌న్యూస్:** శ్రీవారి ఆలయానికి సంబంధించిన పలు ఆచార వ్యవహారాలు, వైఖానస ఆగమోపచారాలు, పలు అంశాలపై ఆలయ అర్చకులు, ఆగమ పండితులతో టీటీడీ ఈఓ జె.శ్యామలరావు సమీక్షించారు. సమీక్షాసమావేశంలో జేఈఓలు గౌతమి, వీం ˘బ్రహ్మం, ఆగమ సలహాదారులు, ప్రధాన అర్చకులు, తిరుమల శ్రీవారి ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. అంతకుముందు తిరుమలలో వైఖానస ఆగమ శాస్త్రోక్తంగా జరుగుతున్న వివిధ ఆచారాలు, కైంకర్యాల గురించి ప్రధానార్చకులు వేణుగోపాల దీక్షితులు, కృష్ణ శేషాచల దీక్షితులు, గోవిందరాజ దీక్షితులు ఈఓకు వివరించారు. ధర్మగిరి వేద విజ్ఞాన పీఠంలోని వేద విద్యార్థులకు అపరెంటీస్‌గా అవకాశం కల్పించి, వారు భవిష్యత్తును నిర్మించుకునేలా చేయాలని అర్చకులు ఈఓకు సూచిం చారు. గతంలో ప్రతి సోమవారం ఆర్జిత సేవగా

మిగతా 2లో



### ప్రజా సమస్యల పరిష్కార వేదికలోని అర్జీలపై

## అలసత్వం చూపరాదు: కలెక్టర్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన అర్జీలను సకాలంలో అత్యంత ప్రాధాన్యతతో పరిష్కారం చూపాలని, అలసత్వం ఉండరాదని కలెక్టర్ ధ్యానచంద్ర హెచ్‌ఎం అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్, డిఆర్ఓ పెంచల్ కిషోర్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు మురళి, దేవేంద్ర రెడ్డిలతో కలిసి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులను స్వీకరించారు. ఇందులో రెవెన్యూశాఖ 38, పోలీస్‌శాఖ 2, ఏడి సర్వే1, డ్వామా1, ఆరోగ్య శ్రీ1, డిఈఓ1, మున్సిపల్ కమిషనర్4, ఎంపిడిఓ1 మొత్తం 49 వినతలు అందాయని అధికారులు అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి వేగవంతంగా పరిష్కరించాలని, అలసత్వం ఉండరాదని, అర్జీదారులతో కలిసిన ఫోటో ఆన్లైన్లో అప్లోడ్ చేయాల్సి ఉంటుందన్నారు. గ్రీవెన్స్‌కు హాజరైన వివిధ శాఖలకు సంబందించిన జిల్లా అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పత్రికల్లోవస్తున్న ప్రతికూల వార్తలపై ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.



## పేదల పక్షపాతి చంద్రబాబు

**రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును కలసిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు**

- ఇచ్చిన మాట నిలబెట్టుకున్న పాలనా దక్షుడు
- సమర్థవంతమైన పాలనకు నిదర్శనం ఏపీ సీఎం
- బాబు నాయకత్వంలో పని చేయడం ఆనందంగా ఉంది
- చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** పేదల పక్షపాతి, ప్రజా సేవకులు, నవ్యాంధ్రసాధకుడు ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు అని కొనియాడారు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు 2024 సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు సోమవారం పండుగ వాతావరణంలో ఏపీలో సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించి, ప్రజల చేత మన్ననలు పొందింది కూటమి ప్రభుత్వం. ఇందులో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్వయంగా పాల్గొని, లబ్దిదారులకు పింఛన్లను పంపిణీ చేశారు. ఈ నేపథ్యంలో పార్లమెంట్ సెషన్స్‌లో ఢిల్లీలో ఉన్న చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు స్పందించారు. తమది ప్రజా ప్రభుత్వమని పేర్కొన్న చిత్తూరు ఎంపీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్వయంగా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో భాగస్వామ్యమై, ఇచ్చిన మాటకు కట్టుబడి అర్హులైన వారికి సామాజికపింఛన్లు అందజేయడం ఆయన పాలనా దక్షతకు నిదర్శనమన్నారు. అదే సమయంలో రాష్ట్రంలోని శాసన సభ్యులంతా సీఎం ఆదేశాల

మిగతా 2లో

## స్టాప్ డయేరియాపై ప్రచారం నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ ధ్యానచంద్ర**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** జూలై 1 నుంచి ఆగస్టు 31 వరకు రాష్ట్రవ్యాప్తంగా స్టాఫ్ డయేరియాపై అవగాహన ప్రచార కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను జిల్లా కలెక్టర్ ధ్యానచంద్ర ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు ఏపీ వైద్య ఆరోగ్య శాఖ నిర్వహిస్తున్న స్టాప్ డయేరియా బ్యానర్, వివిధ రకాల పోస్టర్లను జిల్లా కలెక్టర్ ధ్యాన చంద్ర సంబంధిత వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో కలిసి ఆవిష్కరించి మాట్లాడారు. ఐదేళ్ల లోపు చిన్నారుల్లో ప్రాణాంతకంగామారుతున్న డయేరియా వ్యాధిని నిరోధించి మరణాల బారిన పడకుండా ఉండేందుకు కేంద్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ 'స్టాప్‌డయేరియా' ప్రచార కార్యక్రమాన్ని రూపొందించిందన్నారు. ఆ మేరకు జూన్ 14 నుండి సన్నాహక చర్యల్ని చేపట్టడం జరిగిందనీ, జులై 1 నుండి ఆగస్టు 31 వరకు జిల్లా వ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, పంచాయితీ రాజ్, గ్రామీణ నీటి సరఫరాశాఖ, మునిసిపల్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ తదితర

మిగతా 2లో



## మండల డిప్యూటీ సర్వేయర్ సస్పెండ్

**శాంతిపురం, మేజర్‌న్యూస్:** మండల డిప్యూటీ సర్వేయర్ ఎస్.సద్దాంహుస్సేన్‌ను సస్పెండ్ చేస్తూ జిల్లా జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. జూన్ 27న ఒక రైతు నుంచి సర్వే పనిపూర్తి చేయడానికి లక్షరూపాయలు డిమాండ్ చేశారని డిప్యూటీ సర్వేయర్‌పై అభియోగంను ఒక రైతు చేయడం జరి గింది. ఆ మేరకు ఆయన వద్ద నుంచి లిఖిత పూర్వకంగా సమాధానం కోరగా అందుకు ఆయన ఇచ్చిన సమా ధానంపై జాయింట్ కలెక్టర్ విచారణకు ఆదేశించారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ సివిల్ సర్వీసస్ యాక్ట్ 8 ప్రకారం సర్వేల్యాండ్ రికార్డ్స్ వారు జిఓఎం ఎస్ 102 రెవెన్యూ (SS2) ప్రకారం ఆయన సస్పెన్షన్‌కు సిఫార్స్ చేయగా ఆ మేరకు జాయింట్ కలెక్టర్ వారు ఆయనను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు ఆయన విచారణకు సహాకరించడంతో పాటు శాంతి పురం మండల కేంద్రంలో వుండాలని ఆదేశాలు జారీ చేశారు. మండలంలో పనిచేయు మండల సర్వేయర్, గ్రామ సచివాలయం నందు పనిచేయు గ్రామ సర్వేయర్లు సర్వే పనికి సంబంధించిన ఆర్జీలను సకాలంలో పరిష్క రించవలెనని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలిగించ కుండా సర్వే పనులకు సంబంధించినవన్నీయూ సకాలంలో పూర్తి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశించారు.

## డ్యూటీ టైంలో ఆఫీస్‌లో నిద్ర..!

**ప్రజా సమస్యలు గాలికి... రామకుప్పం ఎంపీడీఓ కార్యాలయంలో ఓ అధికారి నిర్వాకం**

**అధికారులు ఇంట్లో ఉన్నా... డ్యూటీలో ఉన్నా ఒక్కటే అంటున్న ప్రజలు**

**రామకుప్పం, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ కార్యాలయంలో ప్రజా సమస్యలు పరిష్కరించాల్సిన అధికారి దర్జాగా ఆఫీస్‌లో నిద్రపోతున్నాడు. రామకుప్పం ఎంపీడీవో కార్యాలయంలో పని చేయవలసిన టైంలో స్వేచ్ఛగా నిద్రపోతున్న ఈఓపీఆర్‌డీ ప్రజలకు సేవలు చేయాల్సి ఉండగా స్వేచ్ఛగా నిద్రపోతున్నారు. ప్రజలు ఏదైనా సమస్య ఉందని వస్తే అధికారులు ఇప్పుడు లేరు కాసేపు ఆగిరండి అంటూ కొందురు కింది స్థాయి ఉద్యోగులు సమాధానం ఇస్తున్నారు. అధికారులు ఉన్నా కూడా మధ్యాహ్నం భోజనం చేసి నాలుగు గంటల వరకు నిద్రపోతున్నారు. ప్రజలు అక్కడ వేచి చూసి అధికారులు ఇక రారని నిస్పహాయతో తిరిగి వెళుతున్నారు. వీళ్ళు ప్రజల సమస్యల కోసం ఉన్నారా లేక పడుకోవడానికి వస్తున్నారా ఆఫీస్‌కి అంటూ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై ఉన్నతాధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



## భాను ఆదేశాల మేరకు పింఛన్ల పంపిణీ

**పుత్తూరు, మేజర్‌న్యూస్:** నగిరి శాసనసభ్యులు భాను ప్రకాష్ ఆదేశాలు మేరకుచిత్తూరు పార్లమెంట్ సభ్యులు, బీసీ సెల్ అధ్యక్షులు షణ్ముఖ రెడ్డి పుత్తూరు మున్సిపాలిటీ మొదటి వార్డు కట్టకింద రామ కృష్ణాపురం, కొత్త తిమ్మాపురం, మిట్టపల్లూరు, పాత పల్లూరు ,మిట్టపల్లూరు ఆది ఆంధ్రవాడ లో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీలో పాల్గొని పంపిణీ చేశారు. సందర్భంగా ప్రతి గడపకి పెన్షన్ పంపిణీ కార్యక్రమం అనంతరం కట్టకింద రామకృష్ణాపురం గ్రామంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి నగిరి శాసనసభ్యులు గాలి భానుప్రకాష్ చిత్రపటానికి పెన్షన్ దారులు, తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజానీకం పాలాభిషేకం చేసి పింఛన్లను అందించారు. ఈ కార్యక్రమంలో పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు సంతోష్,జిల్లా టి.ఎన్.టి.ఏ.సి కార్యదర్శి మణి రెడ్డి,వార్డు అధ్యక్ష, ప్రధానకార్యదర్శి, చొక్కాలింగ రెడ్డి, అర్జున్ రెడ్డి, గోపాల్, చిరంజీవి, గణేష్, బొబ్బిలి రెడ్డి, మహేష్, మదన్,మురగేష్ రెడ్డి, నారాయణ, మణి, అర్జున్ రెడ్డి, సురేష్, వెంకటముని ఉమాపతి, గోవిందస్వామి, సుబ్రహ్మణ్యంరెడ్డి, శశికుమార్, మహేష్ కుప్పారెడ్డి, సుబ్రహ్మణ్యంరెడ్డి, అర్ముగరెడ్డి, వెంకటేష్, మణి, వినాయకం పాల్గొన్నారు.



## గుర్తుతెలియని వాహనం ఢీకొని యువకుడు మృతి

**బంగారుపాళ్యం, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజవర్గం బంగారుపాలెం మండలం ఆదివారం రాత్రి 10:30గంటలకు జరిగిన రోడ్డు ప్రమాదంలో బాలాజీ వయస్సు 30 సంవత్సరాలు తండ్రి చంద్రయ్య ఏ.గొల్లపల్లి గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు. ఎపి 39 9507 టు వీలర్‌లో సొంతపనిపై బంగారుపాల్యం వెళ్లి తిరుగు ప్రయాణంలో వంకమిట్ట గ్రామం దగ్గర గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో బలమైన గాయాలు తగలడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. బాలాజీ సాఫ్ట్వేర్ ఉద్యోగం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన ఆధారాలు తీసుకొని బంగారుపాలెం పోలీస్ స్టేషన్ ఎస్ఐ మల్లికార్జున్ కేసు విచారణ చేస్తున్నట్లు తెలిపారు.



## ఇచ్చిన మాట నెరవేర్చిన ఘనత బాబుదే



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడుకే దక్కుతుందని జనసేన నాయకులు నెలవాయి మురళి అన్నారు. సోమవారం ఎన్టీఆర్ భరోసా పింఛన్లను 26వ డివిజన్లో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు సూచనల మేరకు పంపిణీ చేశారు. ఆ వార్డులోని వికలాంగులకు, వితంతువులకు, తదితరుల కు పెంచిన 4000తో పాటు మూడు నెలలు 3000 కలిపి 7000 గా పింఛన్ పంపిణీ చేశారు. గత ప్రభుత్వంలో మూడు వేలు ఇచ్చారని, కానీ ఈసారి కూటమీ ప్రభుత్వంలో ఒకేసారి 7000 రూపాయలు తీసుకోవడంతో ఆనందంగా ఉందని పింఛన్ దారులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గెంజి సుధాకర్ రెడ్డి, మోహన్ పల్గొన్నారు.

## వైసీపీ నాయకులతో మాజీ ఎమ్మెల్యే సమావేశం

**పలమనేరు, మేజర్‌న్యూస్:** స్థానిక వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో సోమవారం వైసిపి ముఖ్య నాయకులతో మాజీ ఎమ్మెల్యే వెంకటేగౌడ సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ వైసిపి పార్టీ నాయకులు కార్య కర్తలు వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకు న్నారు. వారందరితో సరదాగా కొద్దిసేపు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ చాముండేశ్వరి, సుధా, కమల్, నరేష్, నాగరాజా, హైదర్, శ్యామ్ సుందర్ రాజ్, సింగల్‌విండో అధ్యక్షులు రఘునాథ్, క్యూడీఎస్ రాజేష్, శ్యామ్, రమేష్ రెడ్డి, షబ్బీర్, కోదండరామయ్య, రవి, నవీన్ పాల్గొన్నారు.



## నూతన చట్టాలపై అవగాహన

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా నాయుడుపేట పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద నాయుడుపేట డిఎస్పి వీ శ్రీనివాసరెడ్డి, పట్టణ సీఐ శ్రీనివాస్ రెడ్డి మరియు పోలీస్ సిబ్బంది అందరూ కలిసి, ఈరోజు నుంచి అమల్లోకి వచ్చిన కొత్త చట్టాలు భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్య ఆధినియం అనే చట్టాల గురించి ప్రజలకి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అందులో భాగంగా కొత్త చట్టానికి సంబంధించిన కరపత్రాలను ప్రజలకి అందజేసినారు. నాయుడుపేట డిఎస్పి వి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ జూలై 1 అనగా నేటి నుంచి అమలులోకి వచ్చిన నూతన చట్టాల పట్ల ప్రతి పౌరుడు అవగాహన పెంచుకొని వాటిని గౌరవిస్తూ సమాజంలో శాంతి భద్రతల స్థాపనకు పోలీసు శాఖకు సహకరించాలని వారు కోరారు.




## స్టాప్ డయేరియాపై ప్రచారం నిర్వహించాలి

(మొదటిపేజీ తరువాయి)

సంబంధిత శాఖలు సమన్వయంతో డయేరియా (నీళ్ళ విరోచనాల) కారణంగా సంభవిస్తున్న చిన్నారుల మరణాలను నిరోధించడమే లక్ష్యంగా పని చేయాలని సూచించారు. ఇప్పటికే అమలులో ఉన్న డయేరియా నివారణ కార్యక్రమంలో ఐదేళ్లలోపు పిల్లలకు ఓఆర్ఎస్ ఇవ్వడంతో పాటు జింక్ ట్యాబ్లెట్లు విలేజ్ హెల్త్ క్లినిక్ లలో అందుబాటులో ఉంచుకుని కొత్తగా రూపొందించిన స్టాప్ డయేరియా కార్యక్రమంలో ఐదేళ్లలోపు పిల్లలకు 2 ఓఆర్ఎస్ ప్యాకెట్లతో పాటు 14 రోజులకు సరిపడా జింక్ ట్యాబ్లెట్లను కూడా అందజేయాల్సి ఉంటుందని తెలిపారు. అంతేకాకుండా డయేరియా వ్యాధి నిరోధానికి పూర్తి స్థాయిలో తల్లిదండ్రుల్లో అవగాహన కల్పించేందుకు గాను 2 నెలల పాటు సుదీర్ఘ ప్రచార కార్యక్రమాన్ని కూడా నిర్వహించాల్సి ఉంటుందని తెలిపారు. పరిశుభ్రతకు సంబంధించి అవగాహన కార్యక్రమాల్ని ప్రోత్సహించడం, సమగ్ర పరిశుభ్రత విద్యా కార్యక్రమాల ద్వారా పిల్లల్లో అవగాహన కల్పించేందుకు పాఠశాలల్ని సన్నద్ధం చేయడం, అలాగే ఆరోగ్యకరమైన అలవాట్లను పెంపొందించడం వంటి కార్యక్రమాల్ని చేపట్టేలా స్టాప్ డయేరియాను రూపొందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. శ్రీహరి, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారిని శాంత కుమారి, జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి బాల కొండయ్య, డిపిఎంఓ శ్రీనివాస రావు వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీవారి ఆలయ అర్చకులు, ఆగమ సలహాదారులతో ఈఓ సమీక్ష

(మొదటిపేజీ తరువాయి)

నిర్వహించే విశేష సేవను కనీసం సంవత్సరంలో ఒక్కసారైనా నిర్వహించాలని ఈఓను కోరారు. అనంతరం తిరుపతిలోని గోవిందరాజస్వామి ఆలయానికి చెందిన శ్రీనివాస దీక్షితులు మాట్లాడుతూ, కోవిడ్ కాలంలో తగ్గించిన ప్రసాద దిట్టం ఇంకా కొనసాగుతూనే ఉందని, దానిని పెంచాలని ఈఓ దృష్టికి తీసుకెళ్లారు. ఆగమ సలహాదారులు ఆలయం ప్రతిష్టకు భంగం కలుగకుండా పురాతన సంప్రదాయాలు పరిరక్షించడంలో, ఆచారాలకు విఘాతం కలుగకుండా చూసుకోవడంలో తమ పాత్రను ఈఓకు తెలియజేశారు. ఈ సమావేశంలో ఆగమ సలహాదారులు మోహనరంగా చార్యులు, సీతారామాచార్యులు, రామకృష్ణ దీక్షితులు, ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం, పోటు పేష్కార్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## పేదల పక్షపాతి చంద్రబాబు

(మొదటిపేజీ తరువాయి)

మేరకు పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని, ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా పనిచేయడం అభినందనీయమన్నారు. తనను అత్యధిక మెజారిటీతో గెలిపించిన చిత్తూరు పార్లమెంటు నియోజకవర్గం ప్రజలకు కృతజ్ఞతలు తెలిపిన దగ్గుమళ్ళ ప్రసాదరావు , ప్రజలు తన మీద పెట్టుకున్న నమ్మకాన్న వమ్ము కానీ వ్వనన్నారు. చంద్రబాబు సమర్థవంతమైన పాలనలో చిత్తూరు పార్లమెంటు నియోజకవర్గాన్ని అన్ని రకాల అభివృద్ధి చేసేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ముందుకు సాగుతున్నారని దగ్గు మళ్ళ ప్రసాదరావు చెప్పారు. చంద్రబాబు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు, పెంచిన మూడు నెలలకు సంబంధించిన మూడు వేల రూపాయలు , జూలై నెలలో ఇవ్వవలసిన నాలుగు వేల రూపాయలు కలిపి ఏడు వేలు పింఛను అందుకున్న అవ్వా ,తాతల కళ్లలో తాను ఆనందాన్ని చూశానని ఆయన అన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో నారా చంద్రబాబు నాయుడు మార్క్ పాలన మొదలైందన్నారు.చంద్రబాబు నాయకత్వంలో పని చేయడం తనకు చాలా గర్వంగా ఉందన్నారు.

## బాబు అంటేనే భరోసా

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎన్డీఏ కూటమి రాష్ట్రంలో అధికారంలోకి వస్తే వృద్దులు, వితంతువులు, దివ్యాంగులకు పెన్షన్ రూ.4వేలు పెంచి ఇస్తామని ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వయంగా అర్హులైన వారికి రూ.4000 అందించి తన మాట నిలబెట్టుకున్నాడని తిరుపతి 13వ వార్డు టిడిపి అధ్యక్షుడు పి.సుబ్బయ్య చెప్పారు. సోమవారం రాష్ట్రవ్యాప్తంగా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం ఉదయం 6గంటలకు సీఎం స్వయంగా ప్రారంభించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ 13వ వార్డులోని న్యూ ఇందిరా నగర్లో సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చిత్రపటాలకు పి.సుబ్బయ్య, తిరుపతి టిడిపి ఎస్సీ విభాగం ప్రధాన కార్యదర్శి పి వాలముని, తిరుపతి తాతయ్య గుంట గంగమ్మ గుడి పాలకమండలి మాజీ సభ్యురాలు మంగమ్మ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. సుబ్బయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వయంగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పెన్షన్లు అందజేసి మీకు అండగా ప్రభుత్వం ఉందంటూ వారికి భరోసా ఇచ్చారన్నారు. సంక్షేమ కార్యక్రమాల అమలకు భారతదేశంలోని టిడిపి వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు ఆధ్యుడని చెప్పారు గత ప్రభుత్వం పెన్షన్ వెయ్యి రూపాయలు పెంచడానికి నాలుగు సంవత్సరాలు పట్టిందని కానీ ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లోనే ఇచ్చిన మాటకు కట్టుబడి 4000 రూపాయలను అందజేయడం జరిగిందన్నారు.



## పింఛన్లు పంపిణీ చేసిన పులివర్తి సుధారెడ్డి

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** సామాజిక పింఛన్ల పంపిణీ ఓదివ్య కార్యంగా చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని సతీమణి మహిళా నాయకురాలు పులివర్తి సుధారెడ్డి అభివర్ణించారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో గతంలో ఎన్నికల ప్రచార సమయంలో ఇచ్చిన మాటకు కట్టుబడి సామాజిక పింఛన్లను పెంచి సోమవారం లబ్ధిదారులకు ఇంటింటికి అందించారు. ఉదయం 6గంటలకే లబ్ధిదారుల తలుపు తట్టి సచివాలయ సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ పింఛన్లు అందించారు. సుధారెడ్డి రామచంద్రాపురం మండలంలోని కుప్పం బాదురు, మిట్ట కండ్రిగ రాయలచెరువు గ్రామాలలోని పంచాయితీల్లో చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నాని సతీమణి సుధారెడ్డి స్వయంగా లబ్ధిదారులను కలిసి పింఛన్లు అందించారు. సుధా రెడ్డికి



గ్రామాలలో అపూర్వ స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి జనసేన అధినేత పవన్ కళ్యాణ్, చంద్రగిరి ఎమ్మెల్యే, ప్రియతమ నాయకుడు పులివర్తి నాని చిత్రపటాలకు పాలాభిషేకం చేసి వృద్ధాప్య పింఛన్ల కార్యక్రమాలలో సుధా రెడ్డి పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ ఇచ్చిన మాటకు కట్టుబడి పింఛన్లను పెంచి అందించిన ఘనత ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే దక్కిందని తెలిపారు. సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమం సాదాసీదాగా కాకుండా ఓ పండుగ వాతావరణంలో అందరూ పాలుపంచు కోవటం చారిత్రాత్మక ఘట్టంగా ఆమె అభివర్ణించారు. ఒకటవ తేదీనే పెంచిన పింఛన్లను పాత బకాయిలను కలిపి అందించటంతో లబ్ధిదారులలో ఆనందం కలిగించిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తిరుమలరెడ్డి, తెలుగుదేశం పార్టీ మాజీ ఎంపీపీ కేశవ నాయుడు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జనార్ధన్ చౌదరి, నరసింహారెడ్డి ఉమాపతి నాయుడు,కొరహరి హరి ప్రసాద్ నాయుడు కోటేశ్వర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి గౌరీ బాబు యాదవ్, రామ్ రెడ్డి, మాజీ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు లీల మోహన్ నాయుడు,సచివాలయ సిబ్బంది పలువురు కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## తిరుమల బాలాజీ నగర్‌లో పింఛన్లు పంపిణీ



**తిరుమల, మేజర్ న్యూస్:** తిరుమల బాలాజీ నగర్ కమిటీ హాల్ నందు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు ఇవ్వడం జరిగింది. 127 మంది పింఛన్ దారులకు ఉదయం అల్పాహారం, పండ్లు పంపిణీ చేయడం జరిగింది. వికలాంగులకు మరియు వృద్ధులకు, ఒంటరి మహిళలకు, వితంతువులకు పింఛన్లు పంపిణీ చేయడం జరిగింది. ఇందులో భాగంగా రాయలసీమ జోన్ మీడియా ఇంచార్జ్, క్లస్టర్ ఇంచార్జ్ శ్రీధర్ వర్మ తిరుమల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రాజు యాదవ్, ప్రధాన కార్యదర్శి శివశన్ముగం, జాయింట్ సెక్రెటరీ దేవరాజ్, వైస్‌ప్రెసిడెంట్లు బాలాజీ, ఆనంద్ బాబు, తెలుగు యువత అధ్యక్షులు రాఘవ, ప్రధాన కార్యదర్శి వి విశ్వనాథం, ప్రచార కార్యదర్శి జె రాజేంద్ర రాజు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పి చంద్రశేఖర్, హరి, వర్మ సుబ్రహ్మణ్యం, మురళి, సతీష్ మరియు జనసేన నాయకులు త్రిలోక్ ,జీవన్ మరియు ఎన్డీఏ కూటమి తరపున కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## పింఛన్ల పంపిణీ



**తిరుపతి కల్చరల్, మేజర్‌న్యూస్:** తిరుపతిలో45వ వార్డులోని అవ్వ తాతలకు పెన్షన్లు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఎల్ఓ మస్తానప్ప అవ్వ తాతలకి 140 పెన్షన్లు అందజేశారు మునిశేఖర్ రాయల్ సేకరించార్జ్ మధుసూదన్ యాదవ్ వార్డు ఇంచార్జ్ జగన్నాథం మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తామని వార్డులో పరిశుభ్రంగా ఉంచుతామని సమస్యలు ఏమున్నా మాకు తెలియజేయాలని చెప్పారు. సుబ్బు సూరిబాబు జయమ్మ ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి



**పలమనేరు, మేజర్‌న్యూస్:** పట్టణ సమీపంలోని నీళ్ల కుంట గ్రామంలో గంగమ్మ తల్లిని మాజీ మంత్రి ఎమ్మెల్యే అమర్నాథరెడ్డి దర్శించుకున్నారు. అనంతరంవృద్ధులకు వికలాంగులకు వితంతువులకు ఒంటరి మహిళలకు ఎన్టీఆర్ సామాజిక భద్రత పింఛన్ ను ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి చేతుల మీదుగా నగదు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే అమర్నాథరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెప్పిన మాట ప్రకారం వృద్ధులకు వికలాంగులకు నాలుగు వేలు పెన్షన్ తో పాటు మూడు వేలు అదనముగా అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట బాలాజీకుట్టి గిరి, బిఆర్‌సి కుమార్, దీపికా కృష్ణమూర్తి, సుబ్రహ్మణ్యం గౌడ్, నాగరాజ్, మదన్, శ్రీధర్,సుధాకర్,శ్రీనివాసులు,కృష్ణారెడ్డి, శంకర, తదితరులు పాల్గొన్నారు.

## నాయకులు కార్యకర్తలతో కలిసి టీ తాగిన మాజీ ఎమ్మెల్యే



**పలమనేరు, మేజర్‌న్యూస్:** పలమనేరు మున్సిపాలిటీ పరిధిలోని గుడియాత్తం రోడ్డులో పార్టీ నాయకులు మరియు కార్యకర్తలతో కలిసి..."టీ " తాగుతూ కృంగిపోవడం అనేది తన జీవితంలో లేదని ఉరిమే ఉత్సాహంతో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటానని ప్రజా క్షేత్రంలో గెలుపోటములు సహజమని తెలిపిన పలమనేరు మాజీ శాసనసభ్యులు వెంకటే గౌడ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఎస్ కే ఎస్ జాఫర్, క్యూడీఎస్ రాజేష్,నరేష్, వీరభద్ర, ఎర్రబెల్లి శ్రీనివాసులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీని అమలు చేయడంలో చంద్రబాబుకు ఎవరూ సరితూగరు

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** ఇచ్చిన హామీని అమలు చేయడంలో చంద్రబాబుకు ఎవరూ సరితూగరని గువ్వల రమేష్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలో గోసల కురప్పల్లి గ్రామంలో పెంచిన పింఛన్లు పంపిణీకి హాజరైన ఆయన మాట్లాడుతూ నూతన ప్రభుత్వం కొలువు తీరిన తరువాత అందిస్తున్న మొదటి సంక్షేమ పథకం పింఛన్ల పండగని ఒకేసారి వెయ్యి రూపాయలు పెంచడమే కాకుండా ఈ ఆర్థిక సంవత్సరం ప్రారంభం అయిన ఏప్రిల్ నుంచి 3 నెలలకి 3వేలు కలిపి ఒకేసారి ఏక మొత్తంగా 7వేలు ఇవ్వడం చారిత్రాత్మక నిర్ణయమన్నారు. ఇలాంటి నిర్ణయాలు చంద్రబాబుకే సాధ్యమన్నారు. పెరిగిన పింఛన్లు ఇంటివద్దే తీసుకుంటున్న లబ్ధిదారుల కళ్లల్లో ఆనందాలు వెల్లి విరుస్తున్నా యన్నారు. మంచి ప్రభుత్వాన్ని ఎన్నుకున్నమన్న ప్రచారం పెరగాలని ఆశించారు. గోసల కురప్పల్లి కాశీవిశ్వేశ్వర స్వామి గుడి వద్ద ఆ పార్టీ మండలాధ్యక్షులు గువ్వల రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో పింఛన్లు పంపిణీ చేసి ముఖ్యమంత్రి చంద్రబాబు ఫోటోకు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఫోటోకు పాలాభిషేకం చేశారు.పింఛన్లు మంజూరు అవ్వని వృద్ధులు పింఛన్లు ఇప్పించి ఆదుకోవాలని వినతులు అందజేశారు. అధికారులతో మాట్లాడి అర్హులైన వారికి మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాదిరాజు ప్రదీప్ రాజు,ఆవుల రామ చంద్రయ్య, పవన్, రెడ్డిప్రసాద్, కృష్ణమూర్తి, తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.



# పెన్షన్ పెంపుతో పేదల కళ్ళల్లో ఆనందం

**గంగాధర నెల్లూరు ఎమ్మెల్యే థామస్**

**మొదటిరోజు పెన్షన్ పంపిణీ 94 శాతం**



**పెనుమూరు, మేజర్‌న్యూస్:** ప్రతి కుటుంబంలో పెన్షన్ పెంపుతో పేదలందరి కళ్ళల్లో ఎంతో ఆనందం కనపడుతూ ఉందని, అర్హులైన ప్రతీ ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందిస్తామని గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే థామస్ అన్నారు. సోమవారం మండల కేంద్రమైన పెనుమూరులోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతీ హామీని నెరవేరుస్తామన్నారు. గతంలో 200 రూపాయలు ఉన్న పెన్షన్ ను వెయ్యి రూపాయలకు పెంచమని, అనంతరం 2వేల రూపాయలు చేశామన్నారు. గత ప్రభుత్వం పెన్షన్‌ను 2 వేల రూపాయల నుండి 3 వేల రూపాయలు చేసేందుకు 5 సంవత్సరాల సమయం తీసుకుందని, తమ ప్రభుత్వం 3 వేల రూపాయల పెన్షన్‌ను 15 రోజులలో 4 వేల రూపాయలకు పెంచి, ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు మార్చి, ఏప్రిల్, మే నెలలకు సంబంధించి మూడునెలల పెంచిన పెన్షన్ 3 వేల రూపాయలతో కలిపి 7 వేల రూపాయలను జులై,1వ తేదీనే అందించామన్నారు. విభిన్న ప్రతిభావంతులకు 3 వేల నుండి 6 వేల రూపాయలకు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి 5 వేల నుండి 10 వేల రూపాయలకు, పక్షవాతం వంటి వ్యాధులతో బాధపడుతూ మంచం మీద నుండి లేవలేని పరిస్థితిలో ఉన్నవారికి రూ.5వేల నుండి రూ.15వేలకు పెన్షన్ పెంచడం జరిగిందన్నారు. ఇకనుండి ప్రతీ నెల 1వ తేదీనే పెన్షన్ లబ్దిదారులకు వారి ఇంటివద్దే పెన్షన్ అందించడం జరుగుతుందన్నారు. పెన్షన్ పెంపుతో పేదలందరి కళ్ళల్లో ఎంతో ఆనందం కనపడుతున్నదన్నారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందిస్తామని చెప్పారు. మండల అభివృద్ధి అధికారి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పెనుమూరు మండలంలో 7,318 పెన్షన్ దారులకు నాలుగు కోట్ల 69 లక్షల రూపాయలు పంపిణీ చేయడం జరిగిందని ఎంపీడీవో తెలిపారు. మొదటిరోజు పెన్షన్ పంపిణీ 94శాతం పూర్తయిందన్నారు. ఉదయం నుంచి సర్వర్లు మొరాయించిన తిరిగి పనిచేయడంతో అందరికీ పెన్షన్ లబ్ధిదారులకు పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డి మహేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి ప్రభు కిరణ్, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజలకు ఇచ్చిన మాట తప్పక పోవడమంటే ఇదే!

**గత ప్రభుత్వం నమ్మక ద్రోహం**

**ఎంఎల్ఏ డాక్టర్ పాశిం**

**గూడూరు, మేజర్‌న్యూస్:** మాట తిప్పం... మడమ తిప్పం.. అంటూ ప్రగల్భాలు గతం.. ఇచ్చిన మాటకు కట్టుబడి అవ్వా తాతలకు ఇంటి వద్దకే పెంచిన ఫించను అందించిన ఘన తమ ప్రభుత్వానిదేనని ఎంఎల్ఏ డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ పేర్కొన్నారు. సోమవారం ఉదయం అవ్వా తాతలు, వితంతు, దివ్యాంగ ఫించన్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ గతంలో వేయి రూపాయలు పెంచుతమన్న పించను అందుకునేందుకు సంవత్సరం రోజులు ఆగాల్సి వచ్చిందని ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇచ్చిన మాట ప్రకారం జూలై నెల పించనుతోపాటు ఏప్రిల్ నుంచి జూన్ వరకు ఇస్తామన్న వేయి రూపాయలు వంతున కలిపి ఏడు వేల రూపాయలు ఇచ్చిన ఘనత అన్నారు. రాష్ట్రాన్ని ఆర్థికంగా అదోగతి పాలు చేసిన గత పాలకుల నిర్లక్ష్యాన్ని సరిదిద్దుతూ పాలన సాగిస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గం పరిధిలో పట్టణంలో 5431, రూరల్ మండలంలో 8440 చిల్లకూరులో 7338, కోటలో 7179, వకాడులో 5407, చిట్టమూరులో 5971 మందికి మొత్తం 27.32 కోట్ల రూపాయల నిధులు ఫించన్ల పంపిణీకి ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. రాబోవు రోజుల్లో సైతం ఇచ్చిన హామీలు సూపర్ సిక్స్ పథకాలు ఖచ్చితంగా అమలు చేస్తామన్నారు. బిజెపి సహకారంతో రాష్ట్రంలో అభివృద్ధి కొసాగతుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలు ధైర్యంగా తమ రాజదాని అమరావతి అని చెప్పుకునేందుకు గర్వపడేలా చేస్తామని పేర్కొన్నారు. గత పాలకుల అహంకారంతో రాష్ట్రం అదోగతి పాలైదని విమర్శించారు. ముఖ్యమంత్రికి అండగా బిజెపి-జనసేనలు అన్ని విధాల నిలుస్తున్నాయని తెలిపారు. ఎంఎల్ఏతో పాటు స్థానిక నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



# విడతల వారీ కాదు ఒకేసారి పెంపు : నెలవల

**కొత్తూరు, తల్వాయిపాడులో పింఛన్ల పండుగ**

**పరిపాలన దక్షకుడుకి మారుపేరు బాబు**

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చచడం కోసం సామాజిక భద్రతా పింఛన్ లను గత ప్రభుత్వం మాదిరి విడుతల వారీగా కాకుండా ఈ నూతన ప్రభుత్వంలో సామాజిక భద్రతా పింఛన్ లను ఒకేసారి పెంచడం జరిగిందని సూళ్లూరు పేట నియోజకవర్గ టీడీపి ఇంచార్జి నెలవల సుబ్రహ్మణ్యం అన్నారు. మండలంలోని కొత్తూరు, తల్వాయిపాడు గ్రామం నందు ఏర్పాటు చేసిన పింఛన్ పంపిణి కార్యక్రమంలో వారు ముఖ్యఅతిధులుగా పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ పరిపాలన దక్షకుడికి మారు పేరు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు అని కొనియాడారు. ముఖ్యమంత్రిగా నారా చంద్ర బాబు నాయుడు బాధ్యతలు చేపట్టిన వెంటనే ఐదు హామీలపై మొదటి సంతకం చేశారని వాటిలో ఒకటి పింఛన్ పెంపుదల అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం కొలువుదీరిన తరువాత ఇచ్చిన మాటకు కట్టుబడి రూ.7వేలు పింఛన్ ఇస్తున్నట్లు తెలిపారు. గతంలో ఎన్నికల ముందు సియం చంద్రబాబు సూపర్ సిక్స్ పథకాలను ప్రజల కొరకు ప్రవేశ పెట్టారని రానున్న రోజుల్లో సియం చంద్రబాబు తప్పకుండ నెరవేరుస్తారని వారు ధీమా వ్యక్తం చేశారు.పింఛన్ పెంపుపైన హేళన చేసిన, ఏద్దేవా చేసిన వైసీపీ నాయకుల నోరులను నేడు బాబు మూయించరని వారు అన్నారు.గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం పింఛన్ 200 ఇస్తుంటే టీడీపి ప్రభుత్వం ఒకేసారి పింఛన్ లను పెంచిందని వారు తెలిపారు. మండలంలో ఉన్న పింఛన్ దారులు పింఛన్ విషయంలో ఏమైనాసమస్య ఉంటే మండల అధికారులకు తెలియ చేయాలని ప్రజల సమస్యలను అధికారులు త్వరతి గతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గున్నం ట్రస్ట్ అధినేత మధుసూదన్ రెడ్డి, మండల టీడీపి అధ్యక్షులు సంచి కృష్ణయ్య యాదవ్, మండల ప్రధానకార్యదర్శి దేవారెడ్డి నాగేంద్ర ప్రసాద్ రెడ్డి, టీడీపి యువనాయకులు చైతన్య కృష్ణారెడ్డి, నాయకులు శేఖర్ నాయుడు, దామెర ప్రసాద్ నాయుడు, మల్లి రెడ్డి, మస్తాన్ రెడ్డి, వేలూరు రమణయ్య, ప్రసాద్‌నాయుడు, హరి నాయుడు, గోపి, సత్యంరాజు, రాకేష్ రెడ్డి, సిద్దలయ్య నాయుడు, ఎస్సి సెల్ ఉపాధ్యక్షులు రాపూరు పరుశురాం, పసుపు లేటి రవికుమార్, యాగని బెన్నీ, తాళ్ల యుగంధర్ గౌడ్, మండల ఐ టీడీపి అధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్, గంగాబత్తిన శ్రీనివాసులు, మురళి, పునబాక హరి పాల్గొన్నారు.





# అట్టహాసంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ

**- పెరిగిన పించన్ సొమ్ము.. లబ్ధిదారుల కళ్లలో ఆనందం: - ఎమ్మెల్యే గురజాల జగన్**

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** చిత్తూరు నగర పాలక సంస్థ పరిధిలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం సోమవారం అట్టహాసంగా జరిగింది. ఎన్నికలకు ముందు ఇచ్చిన మాట ప్రకారం పెంచిన సొమ్ముతో పాటు, ఏప్రిల్ నెల నుండి కలిపి అందివ్వడంతో లబ్ధిదారుల ముఖాల్లో వెలుగు కళ్ళలో ఆనందం నింపాయి. నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో చిత్తూరు నాగయ్య కళాక్షేత్రంలో ఏర్పాటు చేసిన పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్, కమిషనర్ డా. జె అరుణ, పార్టీల ప్రముఖులు జ్యోతి వెలిగించి ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వృద్ధులు, వితంతువులు, విభిన్న ప్రతిభావంతులకు పెంచిన పెన్షన్ పింఛన్ సొమ్ములను జూలై ఒకటో తారీఖున వారి ఇంటి వద్దకే వెళ్లి అందించడం జరుగిందన్నారు. వృద్ధులు, వితంతువులకు పింఛన్ సొమ్మును రూ. 3వేల నుంచి రూ. 4వేలుకు పెంచిన సొమ్ముతో పాటు, ఏప్రిల్ నెల నుంచి పెరిగిన మొత్తం కలపి రూ. 7వేలు, వికలాంగులకు రెట్టింపు పింఛను అందించడం జరుగిందన్నారు. పింఛన్ సొమ్ములు అందుకున్న సమయంలో లబ్ధిదారుల కళ్లలో కనిపించిన ఆనందం మరువలేనిదన్నారు. కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రజలకు మరింత సంక్షేమం అందించేందుకు కృషి చేస్తామన్నారు. నగరపాలక సంస్థ పరిధిలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం విజయవంతంగా సాగుతోందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బి. ఎన్. రాజసింహులు, మాజీ మేయర్ కటారి హేమలత, పలువురు కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, తెదేపా, జనసేన, భాజపా నాయకులు పాల్గొన్నారు.

# బాధ్యతగా పనిచేయని అధికారులు వెళ్లిపోండి

**- పెంచిన పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో డాక్టర్ ఎమ్మెల్యే థామస్**

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** ప్రజలకు జవాబు దారి తనంగా వ్యవహరించని అధికారులు బదిలీలు చేసుకుని వెళ్లిపోవచ్చునని గంగాధర నెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ విఎం థామస్ హెచ్చరించారు. సోమవారం వెదురుకుప్పంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజల కోసం తపించే మహోన్నతమైన వ్యక్తి అని, అటువంటి ప్రభుత్వంలో అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని, లేనియెడల వారిని ఉపేక్షించే ప్రసక్తి లేదన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి జవాబు దారీతనంగా అధికారులు వ్యవహరించాలని, తీరుమారని అధికారులపై చర్యలు చేపట్టనున్నట్లు హెచ్చరించారు. తాను కక్ష సాధింపుకు రాలేదని, సంక్షేమం కోసం రాజకీయాల్లోకి చంద్రబాబు స్ఫూర్తితో వచ్చానని, అధికారులు దీనిని గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. అధికారులు వైసిపి మైండ్ సెట్ ను మార్చు కోవాలని సుతి మెత్తంగా హెచ్చరించారు. సీఎం చంద్రబాబు నాయుడు అవ్వ, తాతలు, వికలాంగుల కళ్ళల్లో ఆనందం నింపడానికి నెలకు రూ. 4000లు పింఛన్లను అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టి అదనంగా రూ. 3000లు కలిపి రూ. 7000 లను జూలై నెలలో ఇస్తున్న ఘనత తెలుగుదేశం ప్రభుత్వా నికి దక్కిందన్నారు. ఏ ప్రభుత్వం సాహసం చేయని పింఛన్ల పెంపు కార్యక్రమాన్ని చంద్రబాబు నాయుడు అమలు చేసి అందిస్తున్న ఘన తను థామస్ కొనియాడారు. పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి ముందుగా సీఎం చంద్రబాబు నాయుడు చిత్రపటానికి ఎమ్మెల్యే పాలా భిషేకం చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో వరప్రసాద్, తహశీల్దార్ జయంత్ కుమార్, ఈవోపీఆర్డి పురుషోత్తం, ఏవో హరిబాబు, స్థానిక సర్పంచ్ శిల్ప, ఎంపిటీసీ రాధిక, టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు లోకనాథ్ రెడ్డి, టీడీపీ మాజీ మండల అధ్యక్షుడు మోహన్‌మురళి, మీడియా కోఆర్డి నేటర్ గురుశాల కిషన్ చంద్, పచ్చికాపలం క్లస్టర్ ఇంచార్జ కోనేరు చంగల్రాయిరెడ్డి, రాష్ట్ర సాంస్కృతిక వివాహం కార్యదర్శి ముని చంద్రారెడ్డి, గంగాధర నెల్లూరు టిఎన్టియుసి అధ్యక్షుడు గాలి బాబు నాయుడు, గంటా వారి పల్లి సర్పంచ్ శ్రీనాథ్ రెడ్డి, గంటవారిపల్లి తెలుగు యువ నాయకుడు బండి విష్ణువర్ధన్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే థామస్, గంటావారిపల్లిలో పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే



# ప్రజలను కంటికి రెప్పలా కాపాడే పార్టీ టీడీపీ ఒక్కటే

**- ఎన్ని సంక్షోభాలు వచ్చినా పేదలను ఆదుకోవడంలో టిడిపి వెనక్కు తగ్గదు**
**- లబ్ధిదారులందరికీ ఫింఛన్ అందజేయడమే టీడీపీ లక్ష్యం**
**- పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీ మోహన్**

**ఐరాల, మేజర్‌న్యూస్:** ఆర్థిక భారం ఉన్న ఇచ్చిన మాటపై నిలబెట్టుకుంటూ పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో జాప్యం లేకుండా సీఎం చంద్రబాబు నాయుడు నిర్ణయం తీసుకోవడం జరిగిందని, మాయల ఫకీర్ లాంటీ వైసీపి మాటలు నమ్మొద్దని పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళిమోహన్ అన్నారు. సోమవారం పూతలపట్టు నియోజక వర్గంలోని తవణంపల్లె మండలం, జి.గొల్లపల్లె నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా ఫింఛన్ పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిధిగా హాజరై లబ్ధిదారులకు ఫింఛన్ పంపిణీ చేశారు. గత ప్రభుత్వంలో అర్హులైన ఫింఛన్ నిలిపి వేసిన వారికి వెంటనే ఫింఛన్ అందజేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు. అర్హులైన ప్రతి ఒక్కరిని గుర్తించి ఫింఛన్ అందజేయాలని, అధికారులు ఫించన్ పంపిణీ కార్యక్రమంలో జాప్యం చూపిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. అనంతరం పత్రపల్లె, పత్రపల్లె ఎస్సీ కాలనీ, గొల్లపల్లె, గురుకువారిపల్లె, సరకల్లు, గాజులపల్లె గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి ఫింఛన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జి.గొల్లపల్లె గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే ప్రసంగిస్తూ.. 1983 ముందు వరకూ ఫింఛన్ 35 రూపాయలు మాత్రమే ఉంటే 35 నుండి 75 రూపాయలకు పెంచిన ఘనత ఎన్టీఆర్ దేనని గుర్తు చేశారు. ఆ తర్వాత టిడిపి హయాంలోనే 200 రూపాయలు పెంచడం జరిగిందన్నారు. ప్రజలను ఎప్పుడూ కంటికి రెప్పలా కాపాడుకునే టిడిపి వైపే ప్రజలు ఉండాలని పూతలపట్టు ఎమ్మెల్యే మురళిమోహన్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పూతలపట్టు నియోజకవర్గం ముఖ్య నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# శ్రీవారిని దర్శించుకున్న రాంభజరంగ్ చిత్ర బృందం



**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారిని రాంభజరంగ్ చిత్ర బృందం సభ్యులు దర్శించుకున్నారు. సోమవారం ఉదయం విఐపీ విరామ సమయంలో ప్రముఖ సినీ కథానాయకుడు సందీప్ మాధవ్, దర్శకుడు సుధీర్ వర్మలు కలసి స్వామివారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా ఆలయ అధికారులు స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు. ఆలయం వెలుపల సినీ కథానాయకుడు సందీప్ మాధవ్ మాట్లాడుతూ గతంలో కంటే తిరుమలలో మెరుగైన సౌకర్యాలు లభిస్తున్నాయని కొనియాడారు. అన్నప్రసాదం మునుపటికంటే చాలా బాగుందని సంతృప్తి వ్యక్తం చేశారు. టీటీడీ వాళ్లకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాంభజరంగ్ అనే సినిమా చేస్తున్నట్లు తెలియజేశారు. శ్రీవారి దర్శనం అనంతరం షూటింగ్ ప్రారంభించాలని సంకల్పించామన్నారు. నేను రాజ్‌తరుణ్ కలసి నటిస్తున్నామని తెలియజేశారు. మణిశర్మ బాణీలు అందిస్తున్నామని అన్నారు. మంచి కాస్టింగ్‌తో చిత్రం చిత్రీకరిస్తున్నట్లు తెలియజేశారు. జార్జ్ రెడ్డి, వంగవీటి లాంటి సినిమాలు వచ్చినప్పుడు వదులుకోకుండా చేశానని గుర్తు చేసారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం చంద్రబాబుకే సాధ్యం : ఎమ్మెల్సీ శ్రీకాంత్

**రామకుప్పం, మేజర్ న్యూస్:** ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాన్ని తూచా తప్పకుండా ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే అమలు చేసిన ఘనత నారా చంద్రబాబునాయుడు దేనిని ప్రజల కోసం రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్న నారా చంద్రబాబునాయుడుని ప్రజలందరూ మనసారా దీవించాలని ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు సోమవారం ఆయన రామకుప్పం పట్టణం కాలనీ యందు నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు ఇళ్ల వద్దనే పెన్షన్ పంపిణీ చేసి ప్రజల నడుమ పెద్ద ఎత్తున కేక్ కత్తిరించి చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు మునుస్వామి, మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు ఆనంద రెడ్డి, నరసింహులు, మాజీ ఎంపీపీ ఆంజనేయ రెడ్డి, తాసిల్దార్ శ్రీధర్, ఎంపీడీవో ఈశ్వరం, నేతలు చిన్ని కృష్ణ, చలపతి, సీతాపతి, పట్రా నారాయణ బిజెపి నేతలు రాజా సింమా, వెంకటేష్, ఆనంద్, జనసేన అధ్యక్షుడు హరీష్, మహమ్మద్ రఫీ, అక్బర్ బాషా, సలాం సబ్, న్యూ సబ్, రామకృష్ణప్ప, విశ్వనాథ్, విజయ్ కుమార్ రెడ్డి, వెంకటరమణ, మాజీ ఎంపీటీసీ అలివేలు, రామి రెడ్డి శ్రీనివాసులు, పద్మమ్మ, మురళీమోహన్, సుబ్రీ ,అవినాష్ రెడ్డి, సతీష్, శ్రీకాంత్, మంజునాథ్ పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**- అవ్వ తాతలకు అండగా చంద్రన్న మాట..ఎమ్మెల్సీ శ్రీకాంత్**

**గుడిపల్లి, మేజర్‌న్యూస్:** తెలుగు ప్రజల గుండె చప్పుడు, తెలుగు ప్రజల ఆశా కిరణం సీఎం నారా చంద్రబాబునాయుడు అవ్వ తాతలకు ఇచ్చిన మాట ప్రకారం స్వయంగా నాయకులు, అధికారులు పింఛన్లను ఒకటవ తేదీ సోమవారం ఇంటి వద్దకే వెళ్లి అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ డా. కంచర్ల శ్రీకాంత్ హాజరయ్యారు. మండలంలోని సోడిగానపల్లి , మల్లేపల్లి గ్రామలలో ఎమ్మెల్సీ చేతుల మీదుగా పింఛన్ పంపిణీ చేసినట్లు మండల అధ్యక్షులు బాబు నాయుడు తెలిపారు. అనంతరం శ్రీకాంత్ మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరా ప్రతి అవ్వ తాతకు పింఛన్లను పెంచి అందించామన్నారు. అదేవిధంగా ఎన్నికల సమయంలో పింఛన్లు అందించలేదని వాటితో పాటు కలిపి ఈనెల పింఛలను పంచడం జరిగిందని తెలిపారు. కుప్పం అభివృద్ధికి చంద్రబాబు అహర్నిశలు కష్టపడతారని, తన ప్రజలు ఎప్పుడు సంతోషంగా ఉండాలని ఆలోచనతో తనకు వచ్చే ప్రతి ఆలోచనను మొదట కుప్పం ప్రాంతంలోనే మొదలుపెట్టి తరువాత రాష్ట్రానికి అందిస్తారని అటువంటి నాయకుడు తమ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించడం తమకెంతో ఆనందంగా ఉందని మండల అధ్యక్షులు బాబు నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు హేమాంబర్ గౌడ్, సుబ్బు, భానుమూర్తి పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**పండువులా పెన్షన్ పంపిణీ**

**శాంతిపురం, మేజర్‌న్యూస్:** మండలం అంతటా పండగ వాతావరణం లో పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం ఉదయం సంబంధిత గ్రామాలలోని పంచాయతీ కార్యాలయాలలో నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేసి పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మండలంలోని గడ్డురు గ్రామంలో ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పెన్షన్ పంపిణీ చేశారు. హామీ నిలబెట్టుకుని రాష్ట్ర వ్యాప్తంగా పెంచిన పెన్షన్ 4,000 తో సహా ఏప్రిల్ నుండి ఇవ్వాల్సిన ,పెంచిన మొత్తంతో కలిపి 7,000 రూపాయలను ప్రతి ఒక్క ఇంటి వద్దకే వెళ్లి సచివాలయ సిబ్బందితో పాటు కూటమి నాయకులు వెళ్లి అందించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు విశ్వనాథ్ నాయుడు, పివి నాగరాజు, నాగభూషణం రెడ్డి,ఆర్ఎస్ మని, విజయరామిరెడ్డి, బి ఆర్ లోకేష్ బి వి సుధాకర్ కృష్ణారెడ్డి ఉదయ్ కుమార్ గడ్డురు రమేష్, మాజీ ఏఎంసి నాగరాజు, శివ, రాళ్ళబూదుగూరు వార్డు సభ్యులు వాజిత్, రామప్ప, ఫారూక్, పూజా హారతి, చంద్రకళ, టిడిపి నాయకులు జయరాజు, బసవరాజు, కుమార్, సురేష్, దిలీప్, మురళి, పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.







# పేదలకు అండగా చంద్రన్న అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు



**- నాని అంటే మీ ఇంటిలో మనిషి... మీ కుటుంబ సభ్యుడిని...**
**- వికలాంగుల ముఖాల్లో నిండిన వెలుగులు**
**- చంద్రగిరిలో 42672 మందికి తొలిరోజే పంపిణీ**

**చంద్రగిరి, మేజర్‌న్యూస్ :** పేదలకు అండగా చంద్రన్న అందిస్తున్న "ఎన్టీఆర్ భరోసా పింఛన్లు"పంపిణీ కార్యక్రమం పండుగ వాతావరణం లో నిర్వహించినట్లు చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని చెప్పారు. సోమవారం ఉదయం 6 గంటలకే ఎమ్మెల్యే నాని చంద్రగిరి నియోజకవర్గంలోని తిరుపతి రూరల్ మండలం ఓటేరులో సంక్షేమ పండుగలా పింఛన్ పంపిణీనీ ప్రారంభించారు. ఉదయం నుంచి అధికారులను, నాయకులను సమన్వయం చేసుకుంటూ చంద్రగిరి నియోజకవర్గంలోని తిరుపతి రూరల్, చంద్రగిరి చిన్నగొట్టిగల్లు, యర్రా వారి పాలెం, పాకాల, రామచంద్రాపురం మండలాలలో 45,518కిగాను 42672 మందికి మొత్తం 27,41,66,500 రూపాయలను పింఛన్లు కింద అందించారు. ఎమ్మెల్యే అంటే చుట్టపు చూపుగా వచ్చిపోయేవాడు కాదని, ప్రజలకు నిజమైన ఆప్తుడని పులివర్తి నాని పింఛన్ల పంపిణీతో నిరూపించారు.అవ్వ తాతల ఆశీస్సులతో ఎమ్మెల్యే నాని పులకించిపోయారు. తానే దివ్యాంగులకు, వృద్ధులకు మంచానికే పరిమితమైన వారికి స్వయంగా ఇంటింటికి వెళ్లి పింఛన్లు అందించిన ఘనత ఎమ్మెల్యే పులివర్తి నానికి దక్కుతుందని పలువురు చర్చించుకోవడం చెప్పుకోదగ్గ విషయం. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పింఛన్ల పంపిణీ సందర్భంగా దివ్యాంగుల ముఖాలలో చూసిన వెలుగులు తనకు వ్యక్త పరచలేని సంతోషాన్నిచ్చాయని నాని చెప్పుకొచ్చారు. వందలాదిమంది వాలంటీర్లు చేయలేని పింఛన్ల పంపిణీ ఒకేరోజు సచివాలయ సిబ్బందితో అది కూడా ఏ నడివీధిలో కాక ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు అందించడం పెద్దాయన చంద్రబాబు స్ఫూర్తికి నిదర్శనమని నాని అన్నారు. చంద్రగిరి నియోజకవర్గంలో సోమవారం సాయంకాలనికి సుమారు 91 శాతం మందికి పైగా పింఛన్లు, అది కూడా పెంచిన మొత్తంతో కలిపి అందించటం చారిత్రక ఘట్టంగా నాని వివరించారు. చంద్రగిరి మండలంలో 8,371 మందికి7692 మందికి, తిరుపతి రూరల్ లో 12,952 మందికి గాను 11867 మందికి, చిన్నగొట్టిగల్లు లో 4,811మందిలో 4369 మందికి, యర్రా వారి పాలెం లో 4,857 మందికి 4440 మందికి,పాకాలలో 8,820 మందికి గాను 8077 మందికి , రామచంద్రాపురం లో 5707 మందికి గాను 5368 మందికి పింఛన్లు తొలి రోజే పంపిణీ చేయడం ఎంతో గర్వకారణంగా ఉందన్నారు. తొలిరోజే చంద్రబాబు నాయుడు పాలనపై అందరికీ చెప్పలేనంత నమ్మకం కలిగిందని నాని తెలిపారు. తన నియోజకవర్గంలో లబ్ధిదారులకు ఇంటింటికి వెళ్లి పింఛన్ పంపిణీ చేసే అదృష్టం తనకు కలగటం తన పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామన్నారు. నియోజకవర్గంలోని అన్ని మండలాలలో ఎక్కడికక్కడ సచివాలయ సిబ్బంది, కూటమి పార్టీల నాయకుల సహాయ సహకారంతో పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించగలిగామని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించిన అధికార, అనధికార ప్రముఖులకు, మండల నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, మహిళలకు నియోజకవర్గ ఎమ్మెల్యేగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.





# సంక్షేమానికి మారుపేరు టీడీపీ ప్రభుత్వం

**- కన్నుల పండువుగా పెన్షన్ల కార్యక్రమం**
**- చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్**

**గుడిపాల, మేజర్‌న్యూస్:** సంక్షేమానికి మారుపేరు తెలుగు దేశ ప్రభుత్వంని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని నరహరి పేట ఉన్నత పాఠశాల ఆవరణంలో పెన్షన్ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించడంతో పాటు ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మన సీఎం చంద్రబాబు నాయుడు ప్రపంచంలోనే ప్రఖ్యాతిగాంచిన నాయకుడని కొనియాడారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం పెన్షన్ పెంచి ఇచ్చిన ఘనత చంద్రబాబు నాయుడుకి దక్కుతుందన్నారు. మండలంలో 6871పెన్షన్‌గాను 4 కోట్ల 50 లక్షలు మంజూరు చేసిందన్నారు. అనంతరం లబ్ధిదారులకు పెన్షన్ అలాగే డ్వాక్రా మహిళలకు లింకేజ్ రుణాల చెక్కులు పంపి ణీ చేశారు. అఖండ జ్యోతి వెలిగించి కార్యక్ర మాన్ని ప్రారంభించారు. అనంతరం ఎన్టీ రామారావు, సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్, చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ విజయలక్ష్మి, ఇంచార్జ్ ఎంపిడిఓ ఉపేంద్ర, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, మాజీ ఎమ్మెల్యే గాంధీ, ఎంపీ టీసీలు గోళ్ళ హరిప్రసాద్, విజయలక్ష్మి, బిజెపి జిల్లా నాయ కులు కొల్ల చిట్టిబాబు, టిడిపి అధ్యక్షులు సుబ్రహ్మణ్యం నాయుడు, మాజీ జెడ్పిటిసిలు సుమతి, బాలాజీ నాయుడు, మాజీ ఎంపీపీలు దీపశ్రీ, నాగరాజ్ యాదవ్, అనిల్‌కుమార్ చౌదరి, నాయకులు చంద్ర ప్రకాష్, జిజేయం ట్రస్ట్ చైర్మన్ చెన్న కేశవ నాయుడు, సాంబశివ నాయుడు, జనసేన మండల అధ్యక్షుడు రూప్ కుమార్, జయచంద్రనాయుడు, రవి యాదవ్, ఉదయ, మధు, హేమాద్రి నాయుడు, సర్పంచులు అరుణ్ కుమార్, సంగీత కార్యకర్తలు పాల్గొన్నారు.







# ఇంటింటికీ వెళ్లి పెన్షన్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే థామస్

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** సీఎం చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పెన్షన్ మొత్తాన్ని 3 వేలు నుండి 4 వేలుకు పెంచి పంపిణీ చేసి మాట తప్పని ముఖ్యమంత్రిగా ప్రజల గుండెల్లో నిలిచారన్నారు. అలాగే దివ్యాంగులకు పెన్షన్ రూ.6 వేలు వంటి ఇతర పెన్షన్లను సైతం హామీ మేరకు పెంచి నేడు రాష్ట్రం మొత్తం పంపిణీ చేస్తూ ప్రజా పట్ల తమ అధినేతకు ఉన్న విశ్వసనీయతను చాటుకున్నారన్నారు. సోమవారం కార్వేటి నగర్ మేజర్ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో స్థానిక సర్పంచ్ ధనంజయ వర్మ ఎమ్మెల్యేని సన్మానించారు. ఇంటింటికి వెళ్లి ఎన్టీఆర్ పెన్షన్ పథకం నగదును లబ్దిదారులకు ఎమ్మెల్యే పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అసంపూర్తిగా ఉన్న భవనాలను పూర్తి చేస్తారన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పని చేయాలన్నారు. మండల స్థాయి అధికారులు సక్రమంగా బాధ్యతలు నిర్వహించకపోతే స్వచ్ఛందంగా తప్పుకోవాలని అన్నారు. ప్రతి పంచాయతీలోనూ, సచివాలయంలోనూ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పింఛన్లు పంపిణీ చేశారు. చిన్న నగరి వీధిలో గురువర్మ పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి ఎమ్మెల్యే పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీధర్ నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు చంద్రయా యాదవ్, ప్రధాన కార్యదర్శి రాజేంద్రరెడ్డి, రాష్ట్ర రైతు కార్యనిర్వకార్యక కార్యదర్శి జనార్దన్ రాజు, జిల్లా ఉపాధ్యక్షులు నాగేశ్వరరాజు, రవి యాదవ్, చిరంజీవి గోవిందరాజులు సుబ్బారెడ్డి తంబయ్య, గణేష్ రాజు, రాంబాబు రెడ్డి, వాసుదేవ రెడ్డి, మేత ఈశ్వర్, బీగాల రమేష్, మాజీ వైస్ ఎంపీపీ రవికుమార్, యాకూబ్, సాబీర్, దస్తగిరి, మున్నా, సంధాని గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ జనసేన పార్టీ నియోజకవర్గ బాధ్యతలు డాక్టర్ యుగంధర్, బిజెపి మండల పార్టీ అధ్యక్షులు రాజశేఖర్ మండల స్థాయి అధికారులు, ఈవో మణి సచివాలయం ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు.



# పండుగ వాతావరణంలా పెన్షన్ పంపిణీ

**- టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్**

**చిత్తూరు, తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** పండుగ వాతావరణంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లను లబ్ధిదారుల ఇంటి వద్దనే పంపిణీ చేయడం ఆనందంగా ఉందని టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్ పేర్కొన్నారు. సోమవారం పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాలెం మండలం లోని తుంబ పాళ్యం గ్రామపంచాయతీలో టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్ ఆధ్వర్యంలో గ్రామ సచివాలయ సిబ్బంది గ్రామ సర్పంచ్ ఉషశ్రీ, ఉప సర్పంచ్ చిరంజీవి ఇంటింటికి వెళ్లి 7000 వేల రూపాయలు పెన్షన్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వృద్ధాప్య వయసులో ఉన్న అవ్వ తాతలకు, వితంతువులకు, ప్రత్యేక ప్రతిభావంతులకు, ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లు 4000 రూపాయలకు పెంచుతూ ఏప్రిల్, మే, జూన్ అరియర్స్‌ను కలిపి 7వేల రూపాయలను జూన్ 1వ తేదీ రాష్ట్రవ్యాప్తంగా లబ్ధిదారులకు అందించడంతో అవ్వ తాతలు ప్రజలందరూ కూడా కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.



లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్ అందజేస్తున్న జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్

# పండువులా పింఛన్లు పంపిణీ



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** తిరుపతి రూరల్ మండలం చిగురువాడ పంచాయతీలో లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ పండగ వాతావరణంలో సోమవారం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం జూలై ఒకటో తారీఖున సూపర్ సిక్స్ పథకాలలో పింఛన్లు 3వేల నుంచి 4,000 రూపాయలకు పెంచిన పింఛన్ల చిగురువాడ పంచాయతీలో చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ఆదేశాల మేరకు తిరుపతి రూరల్ మండల అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో సచివాలయం వద్ద టిడిపి నాయకులు లబ్ధిదారులకు పింఛన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు సచివాలయం సిబ్బందితో కలిసి గ్రామంలోని వృద్ధులకు, వికలాంగులు, వితంతువులకు పెంచిన పింఛన్లు అందజేశారు. అనంతరం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పలాభిషేకం చేసి జై చంద్రబాబు జై ఎమ్మెల్యే నాని అని అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రటరీ లక్ష్మి దేవి, సీనియర్ నాయకులు కృష్ణ మూర్తి రెడ్డి, మురళీ, కుమార్, ఆర్టి ఐ తిరుపతి రూరల్ ఉపాధ్యక్షులు శివ యాదవ్, ధనంజయ రెడ్డి, కేశవులు, నాగరాజు యాదవ్, భాస్కర్ రెడ్డి, సుబ్రమణ్యం రెడ్డి, రుద్రయ్య, రఫీ, నాగరాజు, బాభి, రాజేష్, రమణ, జయ రామయ్య, నాగరాజు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పెన్షన్లు ప్రారంభించిన ఘనత తెలుగుదేశం పార్టీదే : మాజీ ఎంపీ నెలవల

**నాయుడుపేట మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో పెన్షన్లను ప్రారంభించిన ఘనత తెలుగుదేశం పార్టీ దేనని మాజీ ఎంపీ సూళ్లూరుపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. పట్టణంలోని లోతువాణిగుంట సచివాలయ పరిధిలో సోమవారం నూతన పెన్షన్లను పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న నెలవల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం మన ప్రియతమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పెన్షన్లను వేయి రూపాయలు పెంచి 4000 రూపాయలు చొప్పున లబ్ధిదారుల ఇంటి వద్దకే అందజేస్తున్నారని తెలిపారు. ఏప్రిల్ మే జూన్ నెలలకు కూడా కలిపి ఈ నెల జులై కి రూ.7000 ఇస్తామనట్లుగా ఇచ్చినమాట నెరవేరుస్తూ, ఇవాళ పండగలా అందజేస్తుండడంతో ప్రతి ఒక్కరూ హర్షతిరేఖాలు తెలియజేస్తూ చంద్రబాబును కీర్తిస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు సూళ్లూరుపేట ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం, మాజీ ఏఎంసీ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి, నెలవల రాజేష్, నాయుడుపేట మున్సిపాలిటీ వైస్ చైర్మన్ రఫీ, తెలుగుదేశం పార్టీ సాధికార కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వినుకొండ ధనంజయ, ఎస్సీ నాయకులు ఒజిలి వెంకటేశ్వర్లు, కొత్తపట్నం సీనయ్య, వినుకొండ ఆనంద్, నరేష్, రఫీ, సరసమ్మ,కోకిల, వినుకొండ శివ, సచివాలయ అధికారులు, మునిసిపాలిటీ కమిషనర్ ఎం. జనార్ధన రెడ్డి పాల్గొనడం జరిగింది.



## అమ్మ పేరుతో మొక్క నాటండి

**- బిజెపి అధ్యక్షులు చిట్టి బాబు కొల్లా**

**గుడిపాల, మేజర్‌న్యూస్:** కేంద్రంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోదీ దేశ ప్రజలను ఉద్దేశించి అమ్మ పేరుతో ఒక మొక్క నాటండని మన్‌కీ బాత్ కార్యక్రమంలో కోరారు. ప్రజలు వారి తల్లితో కలిసి గాని, తల్లి లేనట్లయితే వారి అమ్మ పేరు మీద ప్రతి ఇంటి ఆవరణంలో ఒక చెట్టును నాటాలి. పర్యావరణాన్ని పరిరక్షించాలని మోదీ కోరారు. తదనుగుణంగా బిజెపి రాష్ట్ర నాయకులు చిట్టిబాబు కొల్లా, వారి స్వగ్రామం 197 రామాపురంలో పాఠశాల ఆవరణలో నేడు ఫలాలు ఇచ్చే మొక్కను స్థానిక బిజెపి టిడిపి జనసేన నాయకులతో కలిసి నాటడం జరిగింది. కార్యక్రమంలో శక్తి కేంద్ర ప్రముఖులు శేఖర్, మాజీ మండల అధ్యక్షులు సోమనాథ్ గౌడ్, టిడిపి నాయకులు హరిప్రసాద్, ఇతర నాయకులు రమేష్‌రెడ్డి, హరినాథ్, దొరస్వామి నాయుడు, శంకర్, కృష్ణారెడ్డి, రామచంద్ర పాల్గొన్నారు.



మొక్క నాటుతున్న బిజెపి నాయకులు

## యజ్ఞంలో పింఛన్ల పంపిణీ



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** పెంచిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు ఒక యజ్ఞంలా పంపిణీ చేస్తున్నట్లు గంగాధర నెల్లూరు టిఎన్టియుసి అధ్యక్షుడు గాలి బాబు నాయుడు అన్నారు. సోమవారం మండలంలోని నల్లవెంగనపల్లి సచివాలయం పరిధి లోని అర్హులైన పింఛనుదారులకు పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ క్రమంలో బాబు నాయుడు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ తన మేనిఫెస్టోలో చెప్పిన విధంగా నాలుగు వేల రూపాయలను పెన్షన్లను పెంచిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకే దక్కిందన్నారు. పెన్షన్ దారులు పింఛన్లను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో తెలుగు తమ్ముళ్లు పాల్గొన్నారు.

## కత్తెరపల్లి సచివాలయానికి చిత్రపటాలు బహూకరణ

**కార్వేటి నగరం, మేజర్‌న్యూస్:** మండలంలోని కత్తిరపల్లి సచివాలయానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటాలను కత్తెరపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం జనసేన కూటమి నాయకులు చిత్రపటాలకు పాలాభిషేకం చేసి అనంతరం చిత్రపటాలు గ్రామపంచాయతీ కార్యదర్శికి అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం జనసేన కూటమి నాయకులు ధనగిరి రెడ్డి, నరహరి రెడ్డి, దినేష్ రెడ్డి, పవన్ కుమార్ రెడ్డి, కృష్ణ మందడి అసి మహేష్ రెడ్డి వెంకటేష్ సాంబశివ, మహేంద్ర, చిరంజీవి, ఉమాపతి, ప్రసాద్, గ్రామస్తులు పాల్గొన్నారు.



## 8న కాణిపాకం వరసిద్ధుని హుండీ ఆదాయం లెక్కింపు

ఐరాల, మేజర్‌న్యూస్: ఈనెల 8వతేది సోమవారం ఉదయం 7 గంటలకు కాణిపాకం స్వయంభూ శ్రీవరసిద్ధి వినాయక స్వామి వారి హుండీ కానుకలను స్వామి వారి ఆస్థాన మండపంలో నిర్వహిస్తారని ఆలయ ఈవో ఎ. వెంకటేశు ఒక ప్రకటనలో తెలిపారు. స్వామి వారి హుండీ కానుకల లెక్కింపు కార్య క్రమానికి పలువురు ఆలయ అధికార్లు, సిబ్బంది, బ్యాంకు అధికార్లు సకాలంలో పాల్గొనాలని ఆలయ ఈవో కోరారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ - తెలుగుదేశం నేత మహేష్ నాయుడు



**తొట్టంబేడు మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పేదల బాంధవుడు అని టీడీపీ నేత సంద్ర మహేష్ నాయుడు అన్నారు. తొట్టంబేడు మండలం కొండ్రాజులపల్లెలో సోమవారం సచివాలయ సిబ్బందితో కలసి ఆయన ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంద్ర మహేష్ నాయుడు మాట్లాడుతూ... చంద్రబాబు నాయుడు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు రూ.3వేలు నుంచి రూ.4వేలుకు ఒకేసారి పెంచారన్నారు. ఇది లబ్దిదారులకు ఎంతో ఆనందం కలిగించే విషయమన్నారు. ముఖ్యమంత్రి హోదాలో ఉన్న చంద్రబాబునాయుడు ఉదయం 6గంటలకే లబ్దిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి ఎన్టీఆర్ భరోసా పింఛను అందచేయడం నిజంగా చాలా గర్వించదగినదని ఆయన అన్నారు. గతంలో ఏ ముఖ్యమంత్రి ఈ తరహాలో సామాజిక భద్రతా పింఛన్లు అందజేయలేదన్నారు. శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి సూచనల మేరకు తాము పింఛన్లు పంపిణీ చేస్తున్నట్లు ఈ సందర్భంగా సంద్ర మహేష్ నాయుడు తెలిపారు. కాగా అంతకుమునుపు కొండ్రాజులపల్లెలో ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి చిత్రపటానికి స్థానికులు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో సంద్ర సుబ్రహ్మణ్యంనాయుడు, సంద్ర గణేష్ నాయుడు, సంద్ర రాజేష్ నాయుడు, సంద్ర బాలయ్యనాయుడు, గాలి ధనంజయనాయుడు, పల్లిపాటి పరుశురాం, చనుమూరి రాజశేఖర్, కనుమూరి వెంకటరామయ్య, గురవయ్య, కాసారం చెన్ను రాఘవులు, గిరి తదితరులు పాల్గొన్నారు.

## వేరుశనగ సాగుపై శిక్షణ: రైతులకు విత్తనాల పంపిణీ

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** రాస్ కృషి విజ్ఞాన కేంద్రం, తిరుపతి భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి, న్యూ డిల్లీ సహకారంతో నిర్వహిస్తున్న " నూనె గింజలలో సామూహిక మొదటి తరహా ప్రదర్శన క్షేత్రాలు" లో భాగంగా కార్వేటినగరం మండలం, ఆర్.కే.వి. బి పేట గ్రామంలో వేరుశనగ సాగులో యాజమాన్య పద్ధతులపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈప్రదర్శనా క్షేత్రాల నిమిత్తం విశిష్ట, ట్యాగ్ 73 వేరుశనగ విత్తనాన్ని ఎమ్మెల్యే డా.థామస్ చేతుల మీదుగా 100 మంది రైతులకు పంపిణీ చేసినట్లు కేంద్ర సీనియర్ శాస్త్రవేత్త హెడ్ డా ఎస్.శ్రీనివాసులు తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాస్ కృషి విజ్ఞాన కేంద్రం వారు రైతులకు అందించే సేవలను వినియోగించుకొని, వారి సూచనలు సలహాల ద్వారా వ్యవసాయంలో మంచి దిగుబడులు సాధించాలని తెలుపుతూ, కార్వేటినగరం మండలం దత్తత తీసుకున్నందుకు కే.వి.కే వారికి ధన్యవాదాలు తెలియచేసారు. డా.ఎస్.శ్రీనివాసులు, కే.వి.కే సీనియర్ శాస్త్రవేత్త మరియు హెడ్ మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా రైతులు, రైతు మహిళాలు, గ్రామీణ యువత కోసం జిల్లాలో చేపడుతున్న కార్యక్రమాలు, కృషి విజ్ఞాన కేంద్రంలో ఉన్న సదుపాయాలు, ప్రదర్శనా క్షేత్రాల గురించి వివరించారు. అదేవిధంగా ఈ సంవత్సరం నుండి దత్తత తీసుకున్న మండలంలోని గ్రామాలలో చేపట్టబోయే వివిధ కార్యక్రమాల గురించి తెలియచేసి, కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్తల సలహాలు, సూచనలను వినియోగించుకోవాలని సూచించారు.డా.దివ్య సేద్య విభాగ శాస్త్రవేత్త మాట్లాడుతూ ప్రస్తుతం పంపిణీ చేస్తున్న విశిష్ట, ట్యాగ్ 73 వేరుశనగ రకాలు 100 నుండి 110 రోజుల పంట కాలం కలిగి ఎకరాకు 22 నుండి 25 క్వింటాళ్ల దిగుబడి ఇస్తాయని తెలిపారు. తరువాత ప్రదర్శనా క్షేత్రాల నిమిత్తం 100 మంది రైతులకు గౌరవ శాసన సభ్యుల చేతుల మీదుగా విశిష్ట మరియు ట్యాగ్ 73 రకం వేరుశనగ విత్తనాలు పంపిణీ చేశారు.జిల్లా ఉద్యాన అధికారి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ప్రస్తుతం సాగులో ఉన్న ప్రధాన ఉద్యానపంటల స్థితి గురించి వివరించి, రైతులు మార్కెట్, వినియోగదారుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని పంటల సాగు చేయాలని, ఒకే పంట మీద ఆధారపడకుండా అంతర పంటలసాగు, మిశ్రమ పంతలసాగు చేపట్టడం ద్వారా నష్ట తీవ్రత తగ్గించుకోవచ్చని తెలిపారు. ఉద్యాన శాస్త్రవేత్త సుధాకర్ మాట్లాడుతూ మామిడిలో కోత అనంతరం చేపట్టవలసిన కొమ్మ కత్తిరింపులు, పోషకాలు యాజమాన్యం, కలుపు యాజమాన్యం గురించి వివరించి, మామిడిలో అధిక దిగుబడి పొందటానికి పాటించవలసిన మెలకువలు గురించి తెలిపారు. తరువాత మామిడిలో విదేశీ ఎగుమతికి అనుకూలమైన భారతీయ ఉద్యాన పరిశోధనా సంస్థ వారి ఆర్కా ఉదయ్, ఆర్కా నీల్ కిరణ్, ఆర్కా అన్మోల్, ఆర్కా సుప్రభాత్ వంటి నూతన వంగడాల ద్వారా అధిక ఆదాయాన్ని పొందవచ్చని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు దివ్య, సుధాకర్, రాము కుమార్, మండల వ్యవసాయాధికారి, మండల ఉద్యాన అధికారి, అభ్యుదయ రైతు నాగేశ్వరరాజు, హేమంత్‌రెడ్డి, చెంగలరాయలు మందడి , గంగాధర్‌ని నియోజకవర్గ జనసేన పార్టీ నియోజకవర్గ బాధ్యులు యుగంధర్ ఇతర అధికారులు, గ్రామ ప్రజలు, రైతులు పాల్గొన్నారు.



## టిడిపి నేత భువన్‌చే పింఛన్ల పంపిణీ

తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్: టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన వెంటనే వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు జులై నెల పెంచిన 4000 రూపాయల పెన్షన్ తో పాటు మరో మూడు వేలు అదనంగా కలిపి పెన్షన్లను టిడిపి నాయకులు, టౌన్ బ్యాంక్ మాజీ డైరెక్టర్ భువన్ కుమార్ రెడ్డి చేతులమీదుగా వృద్ధులకు పంపిణీ చేశారు. సోమవారం 32వ డివిజన్ పరిధిలో భువన్ కుమార్ రెడ్డి పలువురు టిడిపి నాయకులు, సచివాలయ ఉద్యోగులు ఇంటింటికి వెళ్లి పెన్షన్లను పంపిణీ చేశారు. భువన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో పెన్షన్లను అరకొరగా ఇచ్చారని, ఇప్పుడు తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన మాట ప్రకారం ప్రతి నెల 4000 రూపాయలు పెన్షన్ పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్రం అభివృద్ధిలో పరుగులెడుతోందని, జి తిరుపతి నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు నాయకత్వంలో మరింత అభివృద్ధి చెంది ప్రజలకు అన్ని విధాలుగా తోడ్పాటు ఇవ్వటమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో 32వ డివిజన్ ప్రెసిడెంట్ దేవరాజులు ఆచారి, మహేష్, చంద్ర, నాగేశ్వరావు సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.



## పింఛన్ పెంపు ఆనాడు ఎన్టీఆర్, నేడు చంద్రబాబుకే దక్కుతుంది

**- పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్**

**ఐరాల, మేజర్‌న్యూస్:** పూతలపట్టు నియోజకవర్గంలో ఎన్టీఆర్ భరోసా ఫింఛన్ పంపిణీ కార్యక్రమం పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళిమోహన్ సారథ్యంలో అట్టహాసంగా జరుగుతుంది. పూతలపట్టు మండలం, అమర్ రాజా గ్రూప్స్ అధినేత గల్లా రామచంద్ర నాయుడు స్వగ్రామం పేటమిట్ట ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పెంపు కార్యక్రమానికి ఎమ్మెల్యేతోపాటు కలెక్టర్ సుమిత్‌కుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఎమ్మెల్యే చేతుల మీదుగా పెన్షన్ పంపిణీ చేశారు. గల్లా రామచంద్ర నాయుడు, కలెక్టర్‌లతో కలిసి మురళిమోహన్ ఇంటింటికి వెళ్లి అవ్వా, తాతలకు, వికలాంగులకు ఫించన్ అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రసంగుస్తూ పేదల కళ్ళల్లో ఆనందం చూసేందుకు పింఛన్ పెంపు ఆనాడు ఎన్టీఆర్, ఈనాడు చంద్రబాబుకే దక్కుతుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో విడతల వారీగా పెంచకుండా ఒకేసారి రూ. 1000 పెంచి పింఛన్ ఇచ్చిన ఘనత చంద్రబాబుదేనని అన్నారు. గతంలో ఉన్న రూ. 200 పింఛన్‌ను రూ. 1000 చేసి అనంతరం అదే పింఛన్‌ను రూ. 2000 వేలు చేశారని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అమర్ రాజా గ్రూప్స్ అధినేత గల్లా రామచంద్ర నాయుడు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ అందజేత...

**గుడిపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని పలు గ్రామాల్లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమాన్ని మండల తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ ఏఎంసీ చైర్మన్ భవాని చంద్రశేఖర్, మాజీ ఎంపీపీ మునిరాజు ఆధ్వర్యంలో పింఛన్ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశానుసారం ప్రజల వద్దకే పాలన అనే విధంగా ప్రతి ప్రజా నాయకుడు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనాలని ముందుగానే తెలపడంతో ప్రతి ఒక్క తెలుగుదేశం పార్టీ నాయకులు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమానికి హాజరై ప్రతి గడపకు వెళ్లి పింఛన్లు అందించారు. ముందుగా అవ్వ తాతలు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం తమకు పింఛన్లను అందిస్తుండడంతో ఆయన చిత్రపటానికి క్షీరాభిషేకాన్ని చేపట్టారు. పెన్షన్ దారులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడుకి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మాజీ సర్పంచులు వెంకటేష్, వెంకటేష్, గుడిపల్లి పంచాయతీ అధ్యక్షులు మంజునాథ్, చిత్తూరు జిల్లా లీగల్ సెల్ ఉపాధ్యక్షులు వాసు, దేవేంద్ర, చంద్రప్ప పలువురు పాల్గొన్నారు.



## పల్లెల్లో పింఛన్ల పండుగ

**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** మండలంలో గ్రామ గ్రామాన పండుగ వాతావరణం నెలకొంది. సోమవారం ఉదయం ఆరు గంటల నుంచే సచివాలయ సిబ్బంది, తెలుగుదేశం నాయకులు గ్రామాల్లో పించన్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. గత నాలుగు నెలలుగా పంఛన్ల కోసం వెతలు పడిన అవ్వా



తాతలు ఈసారి ఇంటి వద్దకే పింఛను తీసుకుని అధికారులు, టీడీపీ నాయకులు రావడంతో ఊపిరి పీల్చుకున్నారు. మండల కేంద్రం చిల్లకూరులోని సచివాలయంవద్ద సోమవారం పండగ వాతావరణం కనిపించింది.ఎన్టీఆర్ భరోసా సామాజిక పించన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు తానంకి నానాజీ తదితరులు పాల్గొన్నారు. చంద్రబాబు చిత్రానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పట్టాభిరామి రెడ్డి,రామచంద్రా రెడ్డి ,దాసరి రాము,నవీన్,సోము,కొట్టు సురేష్,రాధయ్య,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు ఉచ్చూరు వెంకటేశ్వర్లురెడ్డి తిప్పగుంటపాళెం గ్రామంలో పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. తెలుగు యువత అధ్యక్షులు తిక్కవరం, తొణుకుమాల గ్రామల్లోనూ తెలుగు మహిళ అధ్యక్షురాలు లీలావతి ఓడూరు, తీపనూరు గ్రామాల్లో వల్లిపేడు గ్రామంలో దేశం నాయకులు నందకుమార్, డి నాగరాజు, శివయ్య, మీరామోహిద్దిన్, బి నాగరాజు, షఫీ, శంకరయ్య, మురళి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో పింఛన్ల పండుగ వాతావరణం



**గూడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని గ్రామాల్లో పింఛన్లు పండగ సోమవారం చోటుచేసు కుంది. సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఉదయం ఆరుగంటలకే గ్రామాల్లో పించన్‌ను సచివాలయం ఉద్యోగులు, టిడిపి నాయకులు కలిసి ఇంటింటికి వెళ్లి పెన్షన్ను పంపిణీ చేశారు. గూడూరు మండల పరిధిలోని విందూరు గ్రామంలో టీడీపి సీనియర్ నేత మాజీ సర్పంచ్ ఎగిరెడ్డీ మల్లికార్జున్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి పింఛన్‌లు పంపిణీ చేశారు. ముందుగా పెన్షన్ దార్లతో కలిసి సిఎం చంద్రబాబు చిత్రపటానికి పాలభిషేకం చేశారు. విందూరు గ్రామంలో 405 పించన్‌లు ఉన్నాయన్నారు. ఏడుగురు సచివాలయ ఉద్యోగులు, నాయకులను సమన్వయం చేసి బాధ్యతగా పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో. నాగలాపురం మస్తాన్,మల్కి మస్తాన్ , ఖాదరవల్లి, మహబూబ్ బాషా, అక్కుపల్లి శ్రీనివాసులు, దందోలు పెంచలయ్య, కొండ సుధాకర్, సచివాలయం ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## ఊరూరా ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ

చిట్టమూరు మేజర్‌న్యూస్: మండలంలోని ఊరూరా ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీనీ సోమవారం అట్టహాసంగా నిర్వహించారు. ఆయా గ్రామాల్లో స్థానిక టీడీపీ నాయకులు, సచివాలయ సిబ్బందితో కలిసి లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల



మేరకు, స్థానిక శాసన సభ్యులు డాక్టర్ పాసిం సునీల్ కుమార్ సూచనలతో చిట్టమూరులో పార్టీ మండల అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు ఇంటింటికి వెళ్లి లబ్దారులకు పింఛన్లను పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో గణపర్తి లక్ష్మీనారాయణ, గణపర్తి గోపాల్ నాయుడు, పొదిలి మోహన్ నాయుడు, సర్పంచ్ కోటయ్య, పఠాన్ బషీర్ ఖాన్,గువ్వల సురేష్, పామల సురేష్, బందిలి శ్రీనివాసులు, పల్లం సుధాకర్ పలువురు పాల్గొన్నారు.

## సామాజిక పించెన్లు పంపిణీ



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** కొత్త వేపకుప్పంలో గ్రామ కమిటీ అధ్యక్షులు ఆలమడుగు కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో సామాజిక పించెన్లు పంపిణీ చేశారు. క్లస్టర్ ఇంచార్జి లీలామహన్ ఆధ్వర్యంలో ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని చిత్రపటాలకు లబ్ధిదారులు పాలాభిషేకం చేశారు. సి.కాలేపల్లి పంచాయితీలో సర్పంచ్ తూకివాకం వినీలా చిరంజీవి రెడ్డి ఆధ్వర్యంలో పించన్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అవ్వ తాతలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇచ్చిన మాటకు కట్టుబడి సంక్షేమ పథకాల పండుగను పింఛన్లతో ప్రారంభించారన్నారు. చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ఆదేశాలతో సచివాలయ సిబ్బందితో కలిసి పింఛన్లు లబ్ధిదారులకు వారి వారి ఇండ్ల వద్దనే అందించామన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ ఆరి లీలా మోహన్, టిడిపి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెన్షన్లు పంపిణీ టీడీపీ నాయకులు

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** మండలంలోని గొట్టిప్రోలు హైస్కూల్ విద్యార్థులకు సోమవారం గొట్టిప్రోలు ఎంపీటీసీ సభ్యులు,మాజీ మండల టిడిపి అధ్యక్షులు పల్లమాల రామిరెడ్డి, వైస్ ఎంపీపీ పరసా వెంకటరమణయ్యలు పుస్తకాలు స్కూల్ బ్యాగ్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపిటిసి పల్లమాల రామిరెడ్డి మాట్లాడారు. అనంతరం గొట్టిప్రోలు పంచాయతీలో రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న 7000 రూపాయల పింఛన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తిరుపాల్, పలువురు టిడిపి నేతలు పాల్గొన్నారు.

# పేదలకు అండగా .... ఎన్టీఆర్ భరోసా : ఎమ్మెల్యే థామస్

**- పెంచిన పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ వి ఎం థామస్**

**ఎస్ఆర్‌పురం, మేజర్‌న్యూస్:** ఎస్ఆర్‌పురం ఎంపీడీవో కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ మహాకూటమి అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పథకం పేదలకు అండగా నిలుస్తుందని జీడి నెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ వి ఎం థామస్ పేర్కొన్నారు.ఎస్ఆర్ పురం మండలంలోని వివిధ ప్రాంతాల్లో ఎమ్మెల్యే టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు సోమవారం ఉదయం ప్రతి ఇంటికి వెళ్లి పెంచిన సొమ్మును లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వి.ఎం థామస్ మాట్లాడుతూ దేశ చరిత్రలో తొలిసారిగా ఒకే రోజు పింఛన్ల కోసం రూ.4408 కోట్లను పంపిణీ చేస్తున్నట్లు వెల్లడించారు. ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడుకి పేదల తరఫున ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ నియోజకవర్గంలో అవినీతి చేస్తే ఒప్పుకునే ప్రసక్తే లేదు, ఇక్కడ ముందున్న మినిస్టర్ ఎమ్మెల్యే ఎలా ఉన్నాడు నాకు తెలియదు. ఇప్పుడు నేను వచ్చిన తర్వాత రెవెన్యూ డిపార్ట్మెంట్ నుంచి పోలీస్ డిపార్ట్మెంట్ వరకు అన్ని డిపార్ట్మెంట్ ఫర్ఫెక్ట్ గా ఉండాలని పేర్కొన్నారు, అవినీతి చేసేవాళ్లు దయచేసి ఈ నియోజకవర్గాన్ని వదిలేసి వెళ్లిపోండి, ప్రజలకు సేవ చేసే ఆఫీసర్లు



ఉండాలని తెలిపారు, నేను ఈ నియోజకవర్గానికి అభివృద్ధి చేయడానికి వచ్చానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ఆల్ఫ్రెడ్, ఎంపీడీవో మోహన్ మురళి, ఏపీవో రోజా, టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు గంధమనేని జయశంకర్ నాయుడు, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు గుండయ్య, సీనియర్ నాయకుడు రాజశేఖర్ నాయుడు, వాణిజ్య విభాగ ఉపాధ్యక్షులు దేవరాజు నాయుడు, మండల కార్యదర్శి సిద్దయ్య శెట్టి, సూరి రెడ్డి గురునాధం పూజారి నాగరాజు, జీవన్ కుమార్, సతీష్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పండువులా పెన్షన్ పంపిణీ :బొజ్జల బృందమ్మ

**- టీడీపీ మహిళా నాయకురాలు బొజ్జల బృందమ్మ**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం, శ్రీకాళహస్తి మండలం తొట్టంబేడు మండలాలలో పెన్షన్ పంపిణి కార్యక్రమంలో తెలుగుదేశం మహిళా నాయకురాలు బొజ్జల బృందమ్మ పాల్గొన్నారు. ఏర్పేడు, రేణిగుంట మండలలో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషితా రెడ్డి పాల్గొన్నారు. పెన్షన్ పంపిణి



కార్యక్రమం ఏర్పేడు మండలం, పల్లం, రాజులపాలెం, పంగూరు, ఏర్పేడు, కోబాక, కొత్త వీరాపురం, సదాశివపురం, కందాడు, రాజుల కండ్రిగ, ఎండి పుత్తూరు, గోవిందవరం, మూల కండ్రిగ, వికృత మాల, మర్రి మంద, పాపానాయుడుపేట, రేణిగుంట మండలం, నల్ల పాలెం,జ్యోతి నగర్, వెంకటాపురం, కరకంబాడి, మల్లవరం, దొడ్ల మెట్ట, రేణిగుంట, తొట్టంబేడు మండలం సింగమాల, పూడి, గుండెలి గుంట, బసవయ్య పళ్లెం, ఈదులగుంట, పొయ్య, శేషమానాయుడు కండ్రిగ, శ్రీకాళహస్తి పట్టణం 1,6,17,19,35 వ వార్డులు, శ్రీకాళ హస్తి రూరల్‌లో ఊరందూరు, అమ్మపళ్లెం, పుల్లారెడ్డి కండ్రిగ, తొండ మానపురం పేట గ్రామలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తొట్టంబేడు మండలం తంగేళ్లపాలెంలో శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు ఎస్సీవి నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్ర బాబు నాయుడు అవ్వ తాతలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో శ్రీకాళహస్తి నియోజకవర్గం ఎన్డీఏ కూటమి నాయకులు వివిధ మండలాలలో పాల్గొని వృద్ధులకు. వికలాంగులకు పెన్షన్ల పంపిణీ చేశారు.

# పింఛన్ల పంపిణీలో పాల్గొన్న టీడీపీ నాయకులు

**చిల్లకూరు మేజర్‌న్యూస్:** మండలంలోని పలు గ్రామాల్లో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, జనసేన నాయకులు పాల్గొని పండుగ వాతావరణంను కలిగించే విధంగా సోమవారం పింఛన్ల ను పంపిణీ చేశారు.ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పింఛన్ల పంపిణీ బృహత్తరమైన ఘట్టంగా భావించిన నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేశారు.చిల్లకూరు మండలంలోని అన్ని పంచాయతీలలో పిం ఛన్ల పంపిణీ చేసి,ప్రతి పథకాన్ని ప్రజల దగ్గరకే తీసుకొస్తామని, నాయ కులు, కార్యకర్తలు



అందుబాటులో ఉండి ప్రజల శ్రేయస్సు కోసం అహర్నిశలు శ్రమిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యాక్రమంలో ఉచూరు వెంకటేశ్వర్లు రెడ్డి (తిప్పగుంటపాళ్ళెం), పూడిపర్తి ప్రవీణ్ రెడ్డి, ఉడత రాజయ్య, ఉడత శ్రీనివాసులు, దయానంద రెడ్డి(ఏరూరు), మేగనూరు వెంకట కృష్ణయ్య, సుధీర్(మోమిడి), దువ్వూరు కృష్ణారెడ్డి, వినయ్ రెడ్డి(బల్లవోలు), సాయిబాబ (చింతవరం), వెంకటేశ్వర్లు, ముత్యాలయ్య (పొన్నవోలు), చాకిరి సురేష్ (తూర్పు కనుపూరు), గుండాల లీలావతి (ఓడూరు), వల్లిపేడు(నంద కుమార్), త్రివిక్రమ్, భాస్కర్, మేకల కుమార్(తోనుకుమాల) తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధులకు, వికలాంగుల జీవితంపై ఎన్టీఆర్ భరోసా

**పుత్తూరు, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన ఎన్నికల హామీ మేరకు పెంచిన ఎన్టీఆర్ భరోసాతో వృద్ధులకు, వికలాంగులకు జీవితంపై భరోసా కల్పించడం జరిగిందని పుత్తూరు మాజీ ఎంపీపీ, జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు గంజి మాధవయ్య పేర్కొన్నారు. పుత్తూరు రూరల్ మండలం రామసముద్రం గ్రామపంచాయతీలో పెంచిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేశారు. అలాగే రూరల్ మండలం కనకంపాళెం గ్రామంలో చాలా సంవత్సరాలుగా పెరాలసిస్ తో బాధపడుతున్న ఎల్లంటి కుప్పయ్యకు నెలకు ?15వేల రూపాయల వంతున ఆర్థికసాయం అందించడం జరిగింది. వీరికి ఐదేళ్లలో చేకూరబోయే లబ్ది అక్షరాలా 9లక్షల రూపాయలు అని వివరించారు. దీంతో ఆయన కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. అదేవిధంగా పుత్తూరు రూరల్ మండలంలో 3832ఎన్టీఆర్ భరోసా పెన్షన్లకు గాను ?2.55కోట్లు పెన్షను లబ్ధిదారులకు అందించడం జరుగుతుందని తెలిపారు. పుత్తూరు రూరల్ మండలంలో ప్రతి పంచాయతీలోని పెన్షన్ లబ్ధిదారులు పెంచిన పెన్షను తీసుకుని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి, నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్కి ధన్యవాదాలు తెలిపి చంద్రబాబు చిత్రపటాలకు పాలాభిషేకాలు చేసి తమ హర్షం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమాలలో మాజీ చిత్తూరు జిల్లా టీఎన్ఎస్ఎఫ్ వైస్ ప్రెసిడెంట్ కిలారి నరేంద్ర, మాజీ సర్పంచ్ సుబ్రహ్మణ్యం నాయుడు, పంచాయతీ సెక్రటరీలు, సచివాలయ సిబ్బంది, ఇతర ఉద్యోగులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# ఆక్రమణలను ఉపేక్షించం: కమిషనర్



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ప్రజలకి ఇబ్బంది కల్గిస్తున్న ఆక్రమణలు ఉపేక్షించమని, ప్రతి ఒక్క ఆక్రమణను తొలగిస్తామని, అదేవిధంగా కాలువల్లో పూడిక తీయించే పనులు చేపడుతున్నామని కార్పొరేషన్ కమిషనర్ అదితిసింగ్ అన్నారు. తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం మీ కోసం - ప్రజా సమస్యల పరిష్కారవేదిక కార్యక్రమంలో కమిషనర్ అదితిసింగ్ ప్రజల నుండి పిర్యాధులను, వినతులను స్వీకరించారు. ప్రజల నుండి వచ్చిన పిర్యాధులను, వినతులను కమిషనర్ స్వీకరిస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని, అధికారులతో చర్చించి, సమస్యలను పరిశీలించి త్వరగా ఆయా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామి ఇచ్చారు. 33వ డివిజన్ కార్పొరేటర్ దూది కుమారి భర్త దూది శివ అశోక్ నగర్లో వెలుతున్న పెద్ద కాలువలో సిల్ట్ తొలగించాలని, స్కావేంజర్స్ కాలనీలో అనేక చోట్ల యుడిఎస్ పొంగి పొర్లుతున్నాయని, తిరుమల బైపాస్ రోడ్డు నందు నిర్మించిన అక్రమ దుఖణాలను తొలగించాలని కమిషనర్‌కు వినతి అందజేశారు. స్పందించిన కమిషనర్ మాట్లాడుతూ కాలువల్లో సిల్ట్ తొలగించే పనులు చేపట్టామని, ఆక్రమణలను తొలగిస్తామని హామి ఇచ్చారు. ముఖ్యమైన పిర్యాధుల్లో మారుతి నగర్, రాయల్ నగర్ ప్రాంతాలను కలుపుతు నిర్మించిన సిసి రోడ్డుకు మాజీ మంత్రి పెద్దిరెడ్డి ఇరువైపులా రెండు గేట్లను పెట్టించడంతో సామాన్య ప్రజలు రాకపోకల కోసం ఇబ్బందులు పడుతున్నారని, పరిశీలించి తగుచర్యలు తీసుకోవాలని, శెట్టిపల్లిలో లే అవుట్‌ను క్రమబద్ధికరించి, ఫ్లాట్లను కేటాయించాలని, బ్లిస్ దగ్గర మురికి నీరు రోడ్డుపై ప్రవహిస్తున్నదని, శంకర్ కాలనీలో త్రాగునీటిలో డ్రైనిజి నీరు కలుస్తున్నదని, క్రైం స్టేషన్ వెలుక వైపు ఎనుములు కట్టేయడం వలన పరిసరాలు ఇబ్బందిగా తయారు అయ్యాయని, నెహ్రూ నగర్లో కావమ్మ, మారియమ్మ గుడి ముందర వర్షం నీరు నిల్వవుండి పోతున్నదని, సున్నపు వీధిలో తరుచు కాలువలు పొంగుతున్నాయని మరికొన్ని చోట్ల కాలువలపై మూతలు లేవని, అదేవిధంగా కొన్ని ప్రాంతాల్లో డ్రైనేజి సమస్యలు పరిష్కరించాలనే పిర్యాధులపై కమిషనర్ అదితిసింగ్ స్పందిస్తూ తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ చరణ్‌తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ రెడ్డి, మునిసిపల్ ఇంజనీర్లు చంద్రశేఖర్, వెంకట్రామిరెడ్డి, రెవెన్యూ అధికారులు సేతుమాధవ్, కె.ఎల్.వర్మ, డిప్యూటీ సిటీ ప్లానర్ శ్రీనివాసులు రెడ్డి, అడిషనల్ సిటీ ప్లానర్ బాలసుబ్రమణ్యం, మేనేజర్ చిట్టిబాబు, డిఈలు, సూపర్డెంట్లు తదితర అధికారులు పాల్గొన్నారు.

# పండుగ వాతావరణంలో పింఛన్లు పంపిణీ

## పింఛన్లను పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీని పండగ వాతావరణంలో సోమవారం ప్రారంభించారు. జిల్లాలో ఉదయం ఆరు గంటల నుంచి సచివాలయం సిబ్బంది ప్రజా ప్రతినిధులు అధికారులు లబ్ధిదారులకు లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీ చేశారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ధ్యాన చంద్ర వడమాల పేట మండలం పూడి గ్రామ పంచాయితీ పరిధిలోని పూడి సచివాలయం పరిధిలోని లబ్ధిదారులకు పింఛన్ల పంపిణీని ఆకస్మికంగా ప్రత్యక్షంగా పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు. మస్తానమ్మకు పెంచిన వితంతు పెన్షన్ మొత్తాన్ని రూ.4000, ఏప్రిల్, మే, జూన్ నుండి పెంచిన మొత్తం బకాయిలు రూ.3000 కలిపి రూ.7000ను లబ్ధిదారురాలికి కలెక్టర్ పంపిణీ చేశారు. పలువురు లబ్ధిదారులు తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట మేరకు ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లు తమ ఇంటి ముంగిటకు ఉదయమే అధికారులు వచ్చి అందించడం చాలా సంతోషంగా ఉందని తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. అధికారులు వివరిస్తూ పూడి గ్రామ సచివాలయం పరిధిలో 467 పెన్షన్లు ఉన్నాయని వాటిని ఉదయం నుండే గ్రామ సచివాలయం అధికారుల ద్వారా లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లు పంపిణీ చేస్తున్నామని, ఈ రోజు సాధ్యమైనంత తొందరగా పెన్షన్ల పంపిణీ పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వడమాల పేట ఎంపిడిఓ సుజాతమ్మ, తహసిల్దార్ రాజసింహ నరేంద్ర, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.



# ఇచ్చిన మాట నెరవేర్చిన ప్రభుత్వం

## పింఛన్ల పంపిణీకి శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** జరిగిన ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన మాటను ఎన్డీఏ కూటమి ప్రభుత్వం నెరవేర్చిందని, హామీ మేరకు లబ్ధిదారులకు రూ.4వేలు పింఛన్ పంపిణీకి శ్రీకారం ఇచ్చినట్లు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. గత మూడు నెలల పెండింగ్‌తో కలిపి ఏడు వేల రూపాయలను లబ్ధిదారులకు అందించి ఎన్డీఏ ప్రభుత్వం పేదల పక్షపాతి అని నిరూపించుకుందని చెప్పారు. నగరంలోని 35వ డివిజన్‌లో సోమవారం ఉదయం ఆరు గంటలకే వికలాంగురాలకు నేరుగా ఆమె ఇంటి వద్దే నాలుగు వేల రూపాయల నగదును ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ అదితి సింగ్, డిప్యూటీ మేయర్ ముద్రా నారాయణ, ఫించన్ పంపిణీలో పాల్గొన్నారు. 35వ డివిజన్ లో ఫించన్ పంపిణీ అనంతరం 44వ డివిజన్ లో తరువాత మేయర్ డాక్టర్ శిరీష ప్రాతినిథ్యం వహిస్తున్న 27వ డివిజన్‌లోని గంగమ్మ గుడి ప్రాంతంలో నగదు లబ్ధిదారులకు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పంపిణీ చేశారు. అలాగే 5, 49, 30, 24, నగరంలోని 102 వార్డు సచివాలయాల ద్వారా 19,343 మంది లబ్ధిదారులకు సుమారు 13కోట్ల 30 లక్షల పదహారు వేల ఐదు వందల రూపాయలు వివిధకేటగిరుల ఫించన్ దారులకు నగదుపంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. పండుగ వాతావరణంలో పింఛన్లు పంపిణి జరిగిందని చెప్పారు. గత ప్రభుత్వం ఇచ్చింది గోరంత ప్రచారం మాత్రం కొండంత అని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, నరసింహ యాదవ్, మబ్బు దేవనారాయణ రెడ్డి, జేబి శ్రీనివాస్, అన్నా రామచంద్రయ్య, పొలకల మల్లిఖార్జున్, పులుగోరు మురళీ కృష్ణ రెడ్డి వూకా విజయకుమార్, కోడూరు బాలసుబ్రమణ్యం, ఊట్ల సురేంద్ర నాయుడు, చినబాబు, అన్నా రామక్రిష్ణ, కార్పొరేటర్లు అన్నా అనిత, అన్నా సంధ్య, దంపూరి భాస్కర్, బుల్లెట్ రమణ, నాగభూషణం, మునిశేకర్ రాయల్, భరణి యాదవ్, ఈతమకుల హేమంత్ కుమార్, జనసేన నాయకులు ఆరణి శివకుమార్, డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, రాజారెడ్డి, కార్పొరేటర్లు కల్పనా యాదవ్, సికె రేవతి, సత్యనారాయణలు, కిరణ్ రాయల్, పోటుకూరు ఆనంద్, బండ్ల లక్ష్మీపతి రాయల్, బిజెపి నేతలు అజయ్ కుమార్, పొనగంటి భాస్కర్, మైనర్ మహేష్ యాదవ్, శరత్ కుమార్ పాల్గొన్నారు.



# పేదరిక నిర్మూలనే ప్రధాన ఎజెండా

## ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** పేదరిక నిర్మూలన ప్రధాన ఎజెండాగా టీడీపీ ప్రభుత్వం ముందుకు వెళుతుందని చిత్తూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ పేర్కొన్నారు. ఇందులో భాగంగా చిత్తూరు నగర పాలక సంస్థ 9వ వార్డు పరిధిలోని గాంధీ నగర్‌లో సోమవారం లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి ఎన్టీఆర్ భరోసా పింఛన్‌ను ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్, కమిషనర్ డా.జె.అరుణ, మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల మునుపు ఇచ్చిన హామీ మేరకు సామాజిక పెన్షన్‌ను మూడు వేల రూపాయల నుంచి నాలుగు వేల రూపాయలకు పెంచుతూ ఏప్రిల్, మే, జూన్ నెలల మొత్తాన్ని కలపి జూలై ఒకటవ తేదిన ఏడు వేల రూపాయల ఇవ్వడం జరిగింది. లబ్ధిదారులతో కలిసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాన్ చిత్ర పటాలకు పాలభిషేకం చేశారు.



# తిరుమలలో అత్యున్నత ప్రమాణాలతో పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలి

## టీటీడీ ఈఓ జె.శ్యామలరావు

## పారిశుద్ధ్యంపై సీనియర్ అధికారులతో కమిటీ



**తిరుమల, మేజర్‌న్యూస్:** ప్రపంచవ్యాప్తంగా ప్రతి రోజు తిరుమల శ్రీవారి దర్శనానికి విచ్చేసి వేలాదిమంది భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అత్యున్నత ప్రమాణాలతో పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని అధికారులను ఈఓ జె.శ్యామలరావు ఆదేశించారు. తిరుమల గోకులం విశ్రాంతి భవనంలో సోమవారం టీటీడీ జేఈఓలు గౌతమి, వీం బ్రహ్మం, ఆరోగ్య శాఖ అధికారులతో కలిసి ఈవో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ, శానిటరీ మెటీరియల్స్, సిబ్బంది పనితీరు, యాంత్రీకరణ తదితర అనేక అంశాలపై ఆయన చర్చించారు. అంతకుముందు శానిటరీ ఇన్‌స్పెక్టర్లు పలు సమస్యలను ఈఓకు తెలియజేసారు. భక్తుల క్యూలు విస్తరించిన ప్రాంతంలో తగినంత మంది సిబ్బంది లేకపోవడం వల్ల పారిశుద్ధ్య పనితీరులో లోపం, సమయానికి శానిటరీ మెటీరియల్స్ ను ఏజెన్సీ లు సరిగ్గా సరఫరా చేయకపోవడం మరియు నాణ్యత లేని క్లీనింగ్ సామాన్ల సరఫరాచేయడం తదితర అంశాలను తెలిపారు. పలు సమస్యలను సావధానంగా విన్న ఈఓ, కాంట్రాక్టర్‌లను కఠినంగా హెచ్చరించాలని, నిబంధనల ప్రకారం సరిపడా సిబ్బంది, మెటీరియల్ సరఫరా చేసి తిరుమలలో పరిశుభ్రత చర్యలను మెరుగుపరిచేందుకు మూడు రోజుల సమయం ఇవ్వాలని జేఈఓలను ఆదేశించారు. మూడు రోజుల తర్వాత ఆకస్మికంగా తనిఖీలు చేసేందుకు సీనియర్ అధికారులతో కమిటీని ఏర్పాటు చేసి, తదుపరి చర్యలు తీసుకోవడానికి పారిశుద్ధ్యం పై సవివరమైన నివేదిక ఇవ్వాలని ఆయన జేఈవోలను ఆదేశించారు. తిరుమలకు ప్రపంచ ప్రసిద్ధ హైందవ ఆధ్యాత్మిక దివ్యక్షేత్రంగానే కాకుండా ప్రతిరోజు వేల మంది భక్తులు విచ్చేసినా పరిశుభ్రతకు కూడా ఎంతో ప్రాశస్త్యం ఉందన్నారు. తిరుమల, పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోకపోతే భక్తుల్లో సంస్థకు చెడ్డపేరు వస్తుందన్నారు. ఆరోగ్య విభాగం బలోపేతం చేయడానికి అవసరమైన అన్ని అవసరాలను యాజమాన్యం చూసుకుంటుందన్నారు. అయితే సిబ్బంది యావత్తు పరిసరాల పరిశుభ్రత విషయం లో ముఖ్యంగా యాత్రికుల రద్దీ ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో సమర్థవంతంగా పనిచేయాలని, పర్యవేక్షించాలని ఆయన ఆదేశించారు. తిరుమలలో ప్రాంతాల వారీగా, షిఫ్ట్‌ల వారీగా అవసరమయ్యే కార్మికుల జాబితా, అంచనా వేసి, సిబ్బంది సమస్యల పరిష్కారానికి సమగ్ర నివేదిక సమర్పించాలని ఈఓ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఎఫ్ఏ అండ్ సిఏఓ బాలాజీ, ఎస్ఈ-2 జగదీశ్వర్ రెడ్డి, డిప్యూటీ ఈవో (హెల్త్) హరికృష్ణ, ఆరోగ్య అధికారి డాక్టర్ శ్రీదేవి, ఈఈ ఎఫ్ఎంఎస్ శ్రీనివాసరావు, ఆరోగ్య శాఖ శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మీనారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

## భాగ్యవతికి మాజీ ఎమ్మెల్యే నివాళులు

**పలమనేరు, మేజర్‌న్యూస్:** రూరల్ మండలంలోని మొరం పంచాయతీ పరిధిలో ఉన్న నక్క పల్లె గ్రామానికి చెందిన వైయస్సార్సీపి సర్పంచ్ విశ్వ నాథరెడ్డి సతీమణి భాగ్యవతి దశదినకర్మకు పలమనేరు మాజీ ఎమ్మెల్యే వెంకటే గౌడ హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే వెంకటే గౌడ ఈ కార్యక్రమంలో ఆయన వెంట చెంగారెడ్డి, మల్లికా రంగనాథం, అమర్నాథరెడ్డిలతో పాటు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## శ్రీకాళహస్తి డ్రగ్గిస్ట్ నూతన కమిటీ ఎన్నిక

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ఎన్నికలు నిర్వహణ జరిగింది. నిర్వహణ కమిటీ తిరుపతి నుంచి రావడం జరిగింది. ఈ ఎలక్షన్ ఆఫీసర్ గా అమర జనార్దన్ రావు. జిల్లా సెక్రటరీ సుబ్బా రామగుప్తా, జిల్లా అబ్జర్వర్ ఎలక్షన్లో పాల్గొనడం జరిగింది. ఎలక్షన్ ఫలితాలలో శ్రీకాళహస్తి కెమిస్ట్ అండ్ డ్రగ్జిస్ట్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా బొమ్మన మధుసూదన్ రావు. వైస్ ప్రెసిడెంట్ కొండేటి చక్రపాణి సెక్రెటరీగా కొండేటి గోపాల్, ట్రెజరర్‌గా పెళ్లూరు కార్తిక్ రెడ్డిని ఎన్నుకోవడం జరిగింది. వారు మాట్లాడుతూ మా ముగ్గురిని ఎన్నుకున్నందుకు ఈ శ్రీకాళహస్తికెమిస్ట్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ కుటుంబ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.



## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మేజర్ పంచాయతీ పద్మ సరస్సు గొల్ల ఇండ్లు గ్రామానికి చెందిన దామోదరం, అతని భార్య దీపిక దంపతులు కలిసి ద్విచక్ర వాహనంలో పల్లిపట్ట నుంచి కార్వేటినగరం ద్విచక్ర వాహనంలో ఆర్కే విబిపేట సమీపంలో ఎదురుగా వస్తున్న ట్రాక్టర్లు ఢీకొని ఇద్దరు గాయపడ్డారు. గాయపడిన దామోదరం చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతి చెందాడు. మృతి చెందిన దామోదరంకు ఐదు నెలల క్రితం వివాహమైంది, అతని భార్య నాలుగు నెలలు గర్భవతి, చిన్న వయసులో మృతి చెందడంతో గ్రామం శోక సముద్రంలో ఉంది కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు.

## ఆర్థిక సాయం అందించిన విజయ్ బాబు

**పుత్తూరు, మేజర్‌న్యూస్:** పుత్తూరు రూరల్ మండలం గోపాలకృష్ణాపురం గ్రామంలో సోమవారం స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు బాబు అనారోగ్యంతో మృతి చెందారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పోతుగుంట విజయ్ బాబు మృతదేహాన్నిసందర్శించి నివాళులర్పించారు. అనంతరం ఆర్థిక సాయం అందించారు. మృతుని కుటుంబానికి తన ప్రగాఢ సంతాపం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పాండురంగయ్య, పరమేశ్వర మంగళం ఎంపీటీసీ శ్రీజ బాలాజీ నాయుడు, టిడిపి రాష్ట్ర ఎస్సి సెల్ కార్యదర్శి ధనపాల్,సూపర్ బజార్ చైర్మన్ చంద్రా యాదవ్ తెలుగుదేశం పార్టీ నాయకులు శేఖర్ రెడ్డి, దాసరి విజయ చౌదరి పాల్గొన్నారు.



## నూతన న్యాయ చట్టాలు అనుసరనీయం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన నేర న్యాయ చట్టాలు భారతీయ నాగరిక సురక్ష సంహిత, భారతీయ న్యాయ సంహిత, భారతీయ సాక్ష్య అధినియం ఈరోజు నుంచి అమల్లోకి రావడం అనుసరనీయమని న్యాయ వాదులు అన్నారు. సోమవారం అమల్లోకివచ్చిన నూతన చట్టాలపై హర్షం వ్యక్తం చేస్తూ కొట్టు ప్రాంగణంలో సీనియర్ న్యాయవాది బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సామంచి శ్రీనివాస్, న్యాయవాది కొత్తపల్లి అజయ్ కుమార్ మాట్లాడుతూ అమలులోకి వచ్చిన నూతన న్యాయ క్రిమినల్ చట్టాలు ఫిర్యాదుదారుడు కి మేలు చేకూర్చే విధంగా సత్వర న్యాయం అందించేటువంటి ప్రక్రియలో భాగమని, 170 సంవత్సరాల పాత చట్టాలను ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా సమూల ప్రక్షాళన చేసి ప్రవేశపెట్టడం ఆనందదాయకమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు ముక్కు సత్య వంతుడు, ముప్పారపు బాలకృష్ణమ నాయుడు, యోగానంద్, ఓ రాజమాణిక్యం, రమేష్, తక్కెళ్ళపాటు మధు ప్రకాశం రెడ్డి పూర్ణచంద్, గోపి రాయల్, మహిళా న్యాయవాదులు పాల్గొన్నారు.

## రవి నాయుడు సేవలు చిరస్మరణీయం

**ఎస్ఆర్‌పురం, మేజర్‌న్యూస్:** ఎస్ఆర్‌పురం సహకార సంఘ కార్యాలయ అసిస్టెంట్ రవి నాయుడు సేవలు చిరస్మరణీయమని సహకార సంఘ జిల్లా అధ్యక్షుడు రమణయ్య అన్నారు సోమవారం ఎస్ఆర్ పురం మండల సహకార సంఘ కార్యాలయ అసిస్టెంట్ రవి నాయుడు పదవి విరమణ మహోత్సవం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా సహకార సంఘ జిల్లా అధ్యక్షుడు రమణయ్య, వివిధ మండలాల సీఈవోలు పాల్గొన్నారు. రమణయ్య మాట్లాడుతూ ఎస్ఆర్‌పురం మండల సహకార సంఘ కార్యాలయంలో అసిస్టెంట్‌గా 30 సంవత్సరాలుగా రవి నాయుడు సేవలను ఎనలేనివని తెలిపారు. చిత్తూరు జిల్లా సహకార సంఘ అధికారులు సిబ్బంది అలాగే బంధుమిత్రులు ఘనంగా రవినాయుడు దంపతులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌డిఎస్‌ఓ ప్రసాద్ ఎస్ఆర్‌పురం సీఈఓ మురుగన్, రాజారెడ్డి, ఢిల్లీబాబు, రమేష్ పార్థ సారధి రెడ్డి, రవినాయుడు సతీమణి లక్ష్మి, ప్రవీణ్ నాయుడు బామ్మర్ది హరి, బీసీసెల్ అధ్యక్షుడు హేమాద్రి యాదవ్ వాణిజ్య విభాగం అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు, మండల ఉపాధ్యక్షుడు నిరంజన్ రెడ్డి,నోమేష్ రెడ్డి పాల్గొన్నారు.



## దేశ స్థాయిలో రికార్డు నెలకొల్పిన ముఖ్యమంత్రి చంద్రబాబు

### టీడీపీ నాయకురాలు హేమావతి



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** దేశంలో ఏ రాష్ట్రంలో ఏ ప్రభుత్వాలు అమలు చేయనటు వంటి పథకాలను ప్రజల కోసం టీడీపీ జాతీయ అధ్యక్షుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అందిస్తున్నారు. అందులో భాగంగా ఉమ్మడి పార్టీల ఆధ్వర్యంలో ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ఒకే దఫా 3000 నుండి 4000 రూపాయలకు పెంచిన పెన్షన్ను సోమవారం నుండి అందిస్తున్నారు. దీనితోపాటు ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ మేరకు మూడు మాసాలకు కలిపి వేయి రూపాయల చొప్పున అదనంగా మరో రూ.3వేలను కలుపుకొని జూలై మాసంలో రూ.7వేలను అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రికే చెందుతుందని రాష్ట్ర ప్రజలు ప్రశంసిస్తున్నారు. ఈ పెన్షన్ పండగ పంపిణీ కార్యక్రమంలో భాగంగా చిత్తూరు శాసనసభ్యులు గురజాల జగన్మోహన్ ఆధ్వర్యంలో చిత్తూరు నియోజకవర్గ పరిధి లోని అన్ని ప్రాంతాలలో వృద్ధులు వితంతువులు వికలాంగులుకు సంబంధించిన పెంచిన పెన్షన్ను పండుగ వాతావరణంలో సోమవారం ఉదయం 6గంటల నుండి ప్రారంభించారు. అందులో భాగంగా చిత్తూరు నగరం లోని 32వ డివిజన్ పరిధిలో ఎమ్మెల్యే ఆదేశాల మేరకు 32వ డివిజన్ వార్డు అడ్మిన్ సెక్రెటరీతోపాటు డివిజన్ టిడిపి సీనియర్ నాయకురాలు హేమావతి తదితర వార్డు సిబ్బంది ఇంటింటికి వెళ్లి రూ.7వేలు పింఛన్ అందించారు. టిడిపి నాయకురాలు హేమావతి, వార్డు అడ్మిన్ కిషోర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా సోమవారం డివిజన్ పరిధిలోని పెన్షన్ల లబ్ధిదారులకు రూ.7వేలు పింఛన్ అందించడం జరిగింద న్నారు. పెన్షన్ తీసుకున్న లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందాన్ని ప్రత్యేకంగా చూడడం జరిగింద న్నారు. గతంలో ఇలా పెంచిన పెన్షన్ ఒకే దఫా ఇచ్చిన విధానం లేదని అయితే ముఖ్య మంత్రి ఆనందంగా ఉందన్నారు. అలాగే డివిజన్ పరిధిలో శాసనసభ్యులు జగన్మోహన్ పర్యటనలో వార్డు ప్రజలు తెలియజేసిన సమస్యలను తక్షణం పరిష్కరించేందుకు నగర పాలక సంస్థ కమిషనర్ అరుణ ఆధ్వర్యంలో చర్యపడతామన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది హరికృష్ణ, షాహినూర్ ఆంజనేయులు, కిషోర్ కుమార్ సుజాత, మోహన్‌కుమార్ ఎస్‌వి.కిషోర్ పాల్గొన్నారు.

## ప్రజా వ్యతిరేక చట్టాలను ఉపసంహరించుకోవాలి

**పలమనేరు, మేజర్‌న్యూస్:** కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన ప్రజావ్యతిరేక చట్టాలను వెంటనే ఉపసంహరించుకోవాలని జాతీయ మానవ హక్కులు, అవినీతి నిర్మూలన సంస్థ జిల్లా నాయకులు డి.వి మునిరత్నం, వేలాయుధం కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అందులో భాగంగా సోమవారం పలమనేరు పట్టణంలో గల మానవ హక్కుల కార్యాలయం నందు సుబ్రహ్మణ్యం అధ్యక్షతన ఈ విషయంపై సమావేశం నిర్వహించారు. నాయకులు మాట్లాడుతూ ఈ చట్టాలు అమలు చేయడం వలన దేశ ప్రజలకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందని, ప్రజా సమస్యలపై పోరాడే వివిధ రకాల ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు నేరం చేసినట్లుగా నిరూపితమయ్యే అవకాశం ఉందన్నారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం గతంలో అనేక వ్యతిరేక చట్టాలను తెచ్చి దేశ ప్రజలను ఇబ్బందులకు గురి చేసిన సంఘటనలు అనేకం ఉన్నాయని గుర్తు చేశారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి నూతనంగా తీసుకొచ్చిన చట్టాలను ఉపసంహరించుకొని ప్రజలకు ఉపయోగపడే చట్టాలు రూపొందించాలని కోరారు.



## వైద్య ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తా

### ఏటుకూరి గిరిబాబు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** వైద్య ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏటుకూరి గిరిబాబు స్పష్టం చేశారు. సోమవారం వెంకటేశ్వర వైద్యకళాశాలలో ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూని యన్ తిరుపతి బ్రాంచ్‌లో వీర కిరణ్ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఇటీవల గుంటూరులో జరిగిన రాష్ట్ర మహాసభలలో రెండవసారి రాష్ట్ర ప్రధానకార్యదర్శిగా ఏటుకూరి గిరిబాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైన కెసి సుబ్రహ్మణ్యం, వీర కిరణ్‌ను ఎస్వీ వైద్య కళాశాల నాలుగో తరగతి సిబ్బంది ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ కోశాధికారి బాలసుబ్రమణ్యం, వైస్‌ప్రెసిడెంట్ రాజలక్ష్మి, ఆస్థాన బేగం, భక్తవత్సలం, సిద్ధారెడ్డి, గిరికుమార్, లోకేష్ మురళి, మురళి, ఏపీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి మహేంద్ర, శానిటేషన్ వర్కర్స్ యూనియన్ నాయకులు సుజాత, కిరణ్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.



## ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం జూలై ఒకటో తారీఖున సూపర్ సిక్స్ పథకాలలో పింఛన్ల రూ.3వేల నుంచి పెంచిన రూ.4వేలను సోమవారం పండుగ వాతావరణంలో లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. ఎంఆర్‌పల్లి ప్రాంతంలోని ఎల్ఎస్ నగర్‌లో మాజీ సర్పంచ్ మమత ఆధ్వర్యంలో సోమవారం ఉదయం 6 గంటలకు సీఎం నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి స్థానిక టిడిపి నాయకులు, పింఛన్ లబ్ధిదారులు పాలాభిషేకం నిర్వహించి అనంతరం జూలై నెలకు సంబంధించి నాలుగు వేలు, ఏప్రిల్ మే జూన్ నెలలకు సంబంధించి 3000 రూపాయలు కలిపి మొత్తం 7000 రూపాయలను సచివాలయ సిబ్బంది తో కలసి ఎంఆర్ పల్లి మాజీ సర్పంచ్ టిడిపి నాయకురాలు మమత లబ్ధిదారులకు అందజేశారు. ఆమె మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా సీఎం నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట ప్రకారం పింఛన్లు పెంచడంపై రాష్ట్ర వ్యాప్తం గా ప్రజలు సీఎంకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారన్నారు.



## ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** స్విమ్స్ ఆధ్వర్యంలో సోమవారం శ్రీపద్మావతి ఓపిడిబ్లాక్ ఆడిటోరియంలో జాతీయ వైద్యుల దినోత్సవం అని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని స్విమ్స్ ఉపకులపతి డా ఆర్.వి కుమార్, స్విమ్స్ డీన్ డా. అల్లాడి మోహన్, రిజిస్ట్రార్ డా. అపర్ణ ఆర్ బిట్లా. మెడికల్ సూపరింటెండెంట్ డా. రామ్, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ డా.వనజాక్షమ్మ, కమ్యూనిటీ మెడిసిన్ విభాగాధిపతి యస్.పి.యం.సి.డబ్ల్యు ఇంచార్జ్ ప్రిన్సిపాల్ డా. నాగరాజు సంయుక్తంగా జ్యోతిని వెలిగించి డా బిధాన్ చంద్రరాయ్ ఛిత్రపటానికి పూలమాలలు సమర్పించి నివాళలర్పించారు. స్విమ్స్ ఉపకులపతి డా ఆర్.వి.కుమార్ మాట్లాడుతూ సమాజానికి వైద్యులు వైద్య నిపుణుల సేవలను గౌరవించడం కోసం జాతీయ వైద్యుల దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. వైద్యులకు జాతీయ వైద్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కోవిడ్ మహమ్మారి సమయంలో మన జీవితాల్లో వెలుగులు నింపడానికి వైద్యులు వైద్య సిబ్బంది చేసిన సేవలను అభినందనీయమని కొనియాడారు. వారి ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పేషెంట్లకు వైద్య సేవలను అందించారన్నారు. ఈ సందర్భంగా స్విమ్స్‌లో అత్యుత్తమ ప్రతిభ కనభరచిన వివిధ విభాగాలకు చెందన వైద్యులు డా. రాజశేఖర్, డా రమేష్ చంద్ర, డా సత్యవతి, డా. వి. వెంకటరామి రెడ్డి, డా. బి.సి.యం.ప్రసాద్, డా. డా. వనజాక్షమ్మ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల విభాగాధిపతులు, డాక్టర్లు, సిబ్బంది, స్విమ్స్, యస్.పి. యం.సి.డబ్ల్యు, కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరపి, కాలేజ్ ఆఫ్ నర్సింగ్, అలైడ్ హెల్త్ సైన్సస్ విద్యార్థిని, విద్యార్థులు పాల్గోన్నారు.

